Follow: @ANNTELUGU

22-02-2025

ANN తెలుగు

# మహా పత్రిక

శనివారం, హైదరాబాద్ సంపుటి- 22 సంచిక- 82 పేజీలు-08 వెల-రూ.6

PUBLISHED FROM HYDERABAD | TIRUPATI REGISTERED NUMBER: APTEL/2003/09316 WWW.EPAPER.MAHAADAILY.COM




## జర్నలిస్టులకి ఆరోగ్య, జీవిత బీమా

### డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

**హైదరాబాద్, మహా:** జర్నలిస్టులకి హెల్త్ ఇన్సూరెన్సు కల్పించడంతో పాటు జీవిత బీమా కల్పించే అంశంపై ప్రభుత్వంలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం బడ్జెట్ లో తగిన నిధులు కేటాయిస్తామన్నారు. ఇళ్ల స్థలాల సమస్యను ఏం చేయాలనే దానిపై ఆలోచనలు చేస్తున్నామన్నారు. శుక్రవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సెక్రెటేరియేట్ లో హైదరాబాద్ యూనియన్ అఫ్ జర్నలిస్ట్స్ 2025 డైరీని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హెచ్ యూజే అధ్యక్ష, కార్యదర్శులు అరుణ్ కుమార్ , జగదీష్ జర్నలిస్టుల సమస్యలను డిప్యూటీ సీఎం దృష్టికి తీసుకెళ్లారు. ప్రధానంగా, జర్నలిస్టుల హెల్త్ కార్డులు పనిచేయడం లేదని చెప్పారు. జర్నలిస్టుల కుటుంబాలకి ప్రతి ఏడాది రూ.10 లక్షల వరకు హెల్త్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని కోరారు.

మిగతా 2లో

**టాప్ న్యూస్**

### తమిళ స్టార్ దర్శకుడు శంకర్‌కు ఈడీ షాక్



- రూ.10 కోట్ల విలువైన ఆస్తుల జప్తు
- ఇన్వెస్టిగేషన్‌లో బయటపడిన విషయాల ఆధారంగా స్థిరాస్తుల అటాచ్ చేసిన ఈడీ

08

### ఎల్ఆర్ఎస్ పేరుతో సర్కార్ కొత్త దుకాణం



- రూ.50వేల కోట్ల దోపిడీకి ప్లాన్
- కులగణనతో కాంగ్రెస్ కొరివితో తలగోక్కుంది
- బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు

02

### నీటి వాటాల్లో తెలంగాణకు కేంద్రం అన్యాయం



- బీఆర్ఎస్ నేతల మాటలు హాస్యాస్పదం
- మండిపడ్డ ఎమ్మెల్సీ కోదండరాం

02



ఎక్కడికి రావాలో చెప్పు ?

## నేను రెడీ

### సీఎం రేవంత్ కు హరీష్ సవాల్

**హైదరాబాద్, మహా:** సీఎం రేవంత్ కక్షపూరితంగానే మాజీ సీఎం కేసీఆర్ పై ఆరోపణలు చేస్తున్నారని బీఆర్ఎస్ నేత హరీష్ రావు విమర్శించారు. అరుపులు, పెడబొబ్బలతో తాగునీటి కష్టాలు తీర్చలేరన్నారు. చర్చలకు నేను సిద్ధం. ఏ రోజు ఎక్కడికి రావాలో చెప్పు . మీ ఇంట్లోపెట్టినా తప్పకుండా వస్తా. ఆరు గ్యారంటీలు, 420 హామీలు, అభివృద్ధి పై చర్చించి నీ పిచ్చి ప్రేలాపనలను ఉతికి ఆరేసి చాకిరేవు పెడతా అని ట్వీట్ చేశారు.


## కేఆర్ఎంబి సమావేశం వాయిదా

### ఏపీ రిక్వెస్ట్‌తో సోమవారం మీటింగ్



**హైదరాబాద్, మహా:** కృష్ణా నది యాజమాన్య బోర్డు ప్రత్యేక, అత్యవసర సమావేశం వాయిదా పడింది. శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశానికి తాము హాజరుకాలేమని, వాయిదా వేయాలని ఏపీ అధికారులు కోరారు. దీంతో సమావేశాన్ని సోమవారానికి బోర్డు వాయిదా వేసింది. ఈ నేపథ్యంలో సోమవారం మధ్యాహ్నం 3.30 గంటలకు సమావేశం జరుగనుంది.

మిగతా 2లో



## ఎఫ్‌బీఐ డైరెక్టర్‌గా కాశ్ పటేల్

- నియామకానికి యూఎస్ సెనేట్ ఆమోదం
- అమెరికా ప్రజలు గర్వించేలా ఎఫ్‌బీఐని తీర్చి కాశ్

వివరాలు 2లో

# చర్చకు సిద్ధం

## ఏ సెంటరైనా రెడీ

## ఓడితే ముక్కు నేలకు రాస్తా..

### కేసీఆర్, కిషన్‌రెడ్డికి సీఎం రేవంత్ రెడ్డి సవాల్

### పాలమూరు జిల్లాను ఎందుకు పట్టించుకోలేదు

### నామీద పగతో పగతో మక్తల్ నారాయణ పేట కొడంగల్ ప్రాజెక్టును పక్కన పడేశారు

### పాలమూరు ప్రాజెక్టులను పరిశ్రమలను అడ్డుకోవొద్దు

### నారాయణపేట జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి.. ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాలకు శంఖుస్థాపన

**నారాయణపేట, మహా:** గత పాలకులు పాలమూరు జిల్లాను పట్టించుకోలేదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. నారాయణపేటలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సీఎం శంకుస్థాపన చేశారు. అలాగే పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. ప్రజా పాలన సరిగా లేదని విమర్శలు చేస్తున్నారు. పదేళ్లు కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నారు. 12 ఏళ్ల నుంచి మోదీ ప్రధానిగా ఉన్నారు. 12 నెలలుగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలో ఉంది. ప్రతిపక్ష నేతగా కేసీఆర్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రిగా కిషన్‌రెడ్డి చర్చకు వస్తే సీఎంగా నేను సిద్ధం. గత పదేళ్ల పాలనపై చర్చిద్దాం చర్చలో ఓడితే ముక్కు నేలకు రాస్తా అని సీఎం రేవంత్ రెడ్డి సవాల్ చేశారు.

**పాలమూరు ప్రాజెక్టులను ఎందుకు పూర్తి చేయలేదు?**

2004 నుంచి 2014 వరకు 25 లక్షల ఇందిరమ్మ ఇళ్లను కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.

మిగతా 2లో



ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి, పక్కన మంత్రి పొంగులేటి, ఎమ్మెల్యేలు

## నన్ను కాపాడుకునే బాధ్యత మీది

తాను బీజేపీ, బీఆర్ఎస్‌కు సూటిగా సవాల్ విసురుతున్నా.. పన్నెండేళ్ల మోడీ పాలనపై, పదేళ్ల బీఆరెస్ పాలనపై, పన్నెండు నెలల మా పాలనపై చర్చకు మేం సిద్ధం.. బీజేపీ నుంచి కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఎవరొస్తారో రండి.. బీఆర్ఎస్ నుంచి కేసీఆర్ వస్తారో కొడుకును, అల్లుడిని పంపిస్తారో రండి.. ప్లేస్, డేట్ చెప్పండి చర్చకు నేను సిద్ధం' అని సీఎం రేవంత్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. ఏ ఊర్లో తాము ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చామో ఆ ఊర్లో మేం పోటీ చేస్తాం.. ఏ ఊర్లో మీరు డబుల్ బెడ్రూం ఇండ్లు ఇచ్చారో అక్కడే మీరు పోటీచేయాలని సూచించారు. కొందరు కడుపులో కత్తులు పెట్టుకుని బయలుదేరి మనపై కుట్రలు చేస్తున్నారు.. అలాంటి వారికి మీరు సరైన గుణపాఠం చెప్పాలి.. పనులు చేసే బాధ్యత నాది.. నన్ను కాపాడుకునే బాధ్యత మీది అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలపై సీఎం రేవంత్ సీరియస్

### పట్టభద్ర ఎమ్మెల్సీ కోసం పట్టు.. మూడురోజులు జిల్లాల్లో పర్యటన

### నేతలందరూ నియోజకవర్గాల్లోనే ఉండాలని ఆదేశం

**హైదరాబాద్, మహా:** ఎమ్మెల్సీ ఎన్నికలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతీరోజూ సమీక్షల్లో పాల్గొంటున్నారు. క్యాడర్ లో ఊపుతెచ్చేందుకు స్వయంగా మూడురోజుల పాటు జిల్లాల్లో పర్యటించాలని నిర్ణయించుకున్నారు. కరీంనగర్ పట్టభద్ర ఎమ్మెల్సీ స్థానం సిట్టింగ్ కావడంతో దీనిని ఎలాగైనా గెలిపించుకోవాలని పార్టీ పట్టుదలగా ఉంది. ఇప్పటికే పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ జిల్లాలు చుట్టేయడంతో పాటు ప్రతీరోజు ఆయా నియోజకవర్గాల్లో పరిస్థితిని పర్యవేక్షిస్తుండగా, ఇపుడు సీఎం స్వయంగా రంగంలోకి దిగారు. 23,24, 25 తేదీల్లో సీఎం జిల్లాల పర్యటనలు చేయనున్నారు. 24న సీఎం నిర్మల్ లో పర్యటించనున్నారు. కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ జిల్లాల్లో సీఎం పర్యటించనున్నారు. 50మంది ఓటర్లకో ఇన్ ఛార్జిని పెట్టుకోవాలని, ఖచ్చితంగా గెలవాలని సీఎం ఆదేశించారు. ఇప్పటికే ఆయా జిల్లాల మంత్రులు కూడా పట్టభద్ర



ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి గెలుపు కోసం పని చేస్తున్నారు. సీఎం ప్రచారంతో వార్ వన్ సైడ్ గా మారుతుందని నేతలు భావిస్తున్నారు. ప్రతీ ఎమ్మెల్యే నియోజకవర్గంలోనే ఉండాలని, ఎన్నికలు ముగిసే వరకు ఎవరూ రావొద్దని ఆదేశించారు.



## కేసీఆర్ హయాంలో రూ.1.81 లక్షల కోట్లు వృథా

- దక్షిణ తెలంగాణకు తీవ్ర అన్యాయం చేసిన బీఆర్ఎస్
- నీటిపారుదలశాఖలో విపరీతమైన అవకతవకలు
- నీటిలభ్యత ఉన్నా ప్రాజెక్టులు పూర్తిచేయలేదు
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఫైర్

వివరాలు 2లో

## భారత్ స్వయం సమృద్ధి సాధించాలి

### క్రిటికల్ మినరల్స్ ఉత్పత్తిలో విజయాలు సాధించాలి

### దేశీయ పరిశ్రమలు దీనిని సవాల్ గా తీసుకోవాలి

### కీలక ఖనిజాల అన్వేషణ రంగంలోకి సింగరేణి.. సింగరేణి ఛైర్మన్ బలరాం




**హైదరాబాద్, మహా:** క్రిటికల్ మినరల్స్ రంగంలో భారత్ స్వయంసమృద్ధి సాధించడానికి ప్రభుత్వ రంగ సంస్థలు కృషి చేయాల్సిన అవసరం ఉందని సింగరేణి సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ ఎన్. బలరామ్ అభిప్రాయపడ్డారు. హైదరాబాద్ లో శుక్రవారం కీలక ఖనిజాలపై క్రిటికల్ మినరల్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయస్థాయి

మిగతా 2లో




# చర్చకు సిద్ధం

(మొదటిపేజీ తరువాయి)

తరువాత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాటు ఏ గ్రామంలో పేదలకు ప్రభుత్వ ఇళ్లు దక్కలేదని, ఇప్పుడు ప్రజా ప్రభుత్వం ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇళ్లను కేటాయించిందని గుర్తు చేశారు. పది సంవత్సరాలు సీఎంగా ఉన్న కేసీఆర్ పాలమూరు ప్రాజెక్టులను ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు. అంతకు ముందు ఎంపీగా గెలిపిస్తే ఏనాడూ పాలమూరు గురించి పార్లమెంట్‌లో ప్రస్తావించలేదని అన్నారు. తెలంగాణ సాధించుకున్న తరువాత కూడా ఈ జిల్లాకు న్యాయం జరగలేదని విమర్శించారు.

**కృష్ణా నీళ్లు రాయలసీమకు తరలించుకుపోతుంటే కేసీఆర్ నోరెత్తలేదు**

గతంలో కొందరు సీఎంలు పాలమూరు పేరు చెప్పి రాజకీయం చేశారు కానీ, జిల్లాకు చేసిందేమీ లేదని రేవంత్ ఆరోపించారు. నెట్టెంపాడు, భీమ, సంగంబండం, కోయిల్‌సాగర్,కల్వకుర్తి ప్రాజెక్టుల పదేళ్లలో ఎందుకు పూర్తి చేయలేదని నిలదీశారు. పది సంవత్సరాల్లో పాలమూరురంగారెడ్డి ప్రాజెక్టు



పూర్తి చేసి ఉంటే ఇవాళ ఏపీ సీఎం చంద్రబాబుతో పంచాయితీ ఉండేది కాదని తెలిపారు. వైఎస్సార్, జగన్ పోతిరెడ్డిపాడు ద్వారా కృష్ణా నీళ్లు రాయలసీమకు తరలించుకుపోతుంటే కేసీఆర్ నోరెత్తలేదని విమర్శించారు.

**ఓడితే ముక్కు నేలకు రాస్తా**

తన మీద పగతో మక్తల్‌నారాయణపేటకొడంగల్ ప్రాజెక్టును పక్కన పడేశారని సీఎం ఆరోపించారు. ప్రజా పాలన సరిగా లేదని విమర్శలు చేస్తున్నారని అన్నారు. పదేళ్లు కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నారని, 12 ఏళ్ల నుంచి మోదీ ప్రధానిగా ఉన్నారని, 12 నెలలుగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలో ఉందని అన్నారు. ప్రతిపక్ష నేతగా కేసీఆర్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రిగా కిషన్‌రెడ్డి చర్చకు వస్తే ముఖ్యమంత్రిగా నేను సిద్ధమని, గత పదేళ్ల పాలనపై చర్చిద్దామని, ఈ చర్చలో ఓడితే ముక్కు నేలకు రాస్తానని సవాల్ విసిరారు. పది సంవత్సరాల్లో ఏమీ చేయని వాళ్లు ఏడాదిలోనే కాంగ్రెస్ ఏమీ చేయలేదని అంటున్నారని, పాలమూరు జిల్లాలో ప్రాజెక్టులు, పరిశ్రమలను అడ్డుకోవాలని కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. మోసగాళ్ల మాటలు విని భూసేకరణను అడ్డుకోవద్దని సూచించారు. భూమి కోల్పోయిన వారికి మంచి పరిహారం ఇచ్చి న్యాయం చేసే బాధ్యత తనదని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క, జూపల్లి కృష్ణారావు, దామోదర రాజనర్సింహ, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎంపీ డీకే అరుణ, ఎమ్మెల్యేలు పర్ణికారెడ్డి, హాజరయ్యారు.

## కేఆర్ఎంబి సమావేశం వాయిదా

### ఏపీ రిక్వెస్ట్‌తో సోమవారం మీటింగ్

(మొదటిపేజీ తరువాయి)

ఈ మేరకు రెండు రాష్ట్రాలకు సమాచారం అందించామని అధికారులు వెల్లడించారు. కాగా, శ్రీశైలం, నాగార్జున సాగర్ నుంచి కృష్ణా నీటిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అక్రమంగా తరలిస్తున్నదని, వెంటనే అడ్డుకోవాలని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కేఆర్ఎంబీకి ఫిర్యాదు చేశారు. రెండు ప్రాజెక్టుల పరిధిలో 35 చోట్ల టెలిమెట్రీ పరికరాలు ఏర్పాటు చేయాలని కోరారు. దీంతో బోర్డు చైర్మన్ అతుల్ జైన్ అధ్యక్షతన శుక్రవారం మధ్యాహ్నం సమావేశం ఏర్పాటు చేసింది. అయితే ఏపీ విజ్ఞప్తితో సమావేశం వాయిదాపడింది.

# భారత్ స్వయం సమృద్ధి సాధించాలి

(మొదటిపేజీ తరువాయి)

సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. 2070 నాటికి భారత్ ను కర్బన ఉద్గార రహిత " నెట్ జీరో " దేశంగా మార్చాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, ఇది నెరవేరాలంటే దేశీయ ఖనిజ పరిశ్రమల వారు క్రిటికల్ మినరల్స్ ఉత్పత్తి పై ప్రత్యేక దృష్టి సారించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. కీలక ఖనిజాల పై పరిశోధన, అన్వేషణ, ఉత్పత్తి వంటి విషయాలలో ప్రభుత్వ సంస్థల మధ్య సమన్వయం, సహకారం ఎంతో అవసరం అన్నారు. ఎలక్ట్రానిక్స్ రంగం, సాంప్రదాయేతర ఇంధన వనరుల రంగం, విద్యుత్ వాహనాలు, రక్షణ రంగాల్లో కీలక ఖనిజాల వినియోగం ఎంతో ఎక్కువగా ఉందని, ప్రస్తుతం ఈ ఖనిజాలను విదేశాలనుంచే ఎక్కువ శాతం దిగుమతి చేసుకుంటున్నామన్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం 30 రకాల కీలక ఖనిజాల జాబితాని విడుదల చేశారని, వీటిని దేశీయంగా ఉత్పత్తి చేయడం కోసం, తద్వారా స్వయం సమృద్ధి సాధనకు పరిశ్రమలు కృషి చేయాలని పిలుపునిచ్చారని గుర్తుచేశారు. పెద్ద ఎత్తున పెరుగుతున్న డిమాండ్ కు తగ్గట్టుగా కీలక ఖనిజాలను దేశీయంగా ఉత్పత్తి చేయటం ఎంతో అవసరమని,ఈ సవాల్ ను ఒక అవకాశంగా దేశీయ పరిశ్రమలు తీసుకోవలసి ఉంటుందన్నారు.

**క్రిటికల్ మినరల్స్ రంగంలోకి..**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సూచన మేరకు సింగరేణి సంస్థ కూడా కీలక ఖనిజ పరిశ్రమ రంగంలోనికి అడుగుపెట్టడానికి సంసిద్ధమయిందని బలరాం పేర్కొన్నారు. సింగరేణి ఇప్పటికే ఈ విషయంలో ముందడుగు వేసి, జనవరి మొదటి వారంలో ఐఐటి హైదరాబాద్ వారితో ఒప్పందం కుదుర్చుకుందన్నారు. సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం నుండి విడుదలయ్యే ఫ్లై యాష్, క్లే మరియు ఓపెన్ కాస్ట్ గనుల ఓవర్ బర్డెన్ నుండి రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ ను వెలికి తీసే అంశంపై పరిశోధనలు ప్రారంభమయ్యాయని పేర్కొన్నారు. ఇకముందు సింగరేణి సంస్థ కేవలం బొగ్గు తవ్వకానికే పరిమితం కాకుండా కీలక ఖనిజాల అన్వేషణ మరియు ఉత్పత్తి రంగాల్లో కూడా అడుగు పెట్టనుందని తెలియజేశారు. సంస్థ తన వ్యాపార విస్తరణ కార్యక్రమంలో భాగంగా ఈ చర్యలు చేపడుతున్నప్పటికీ కీలక ఖనిజాల విషయంలో దేశీయ స్వయంసమృద్ధికి ఇది ఉడతా భక్తిని దోహదపదుతుందని భావిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సదస్సులో ఐఐటీ హైదరాబాద్ డైరెక్టర్ డాక్టర్ బి.ఎస్.మూర్తి, సింగరేణి ఈడీ కోల్ మూమెంట్, జీ.ఎం కోఆర్డినేషన్ ఎస్. డి.ఎం.సుభాని, క్రిటికల్ మినరల్స్ అసోసియేషన్ ఇండియా అధ్యక్షుడు డాక్టర్ చైతన్యమొయి గంగూలీ, మేనేజింగ్ డైరెక్టర్ సందీప్ హామిల్టన్, సింగరేణి జీ.ఎం లు మనోహర్, నారాయణరావు, మిథానీ, న్యూక్లియర్ ఫ్యూయల్ కార్పోరేషన్, వేదంతా తదితర కంపెనీల అధికారులు, ఐ.ఐ.టి సంస్థల ఉన్నత అధికారులు పాల్గొన్నారు.

## ఎక్కడికి రావాలో చెప్పు?

# నేను రెడీ

### సీఎం రేవంత్ కు హరీష్ సవాల్

**హైదరాబాద్, మహా:** సీఎం రేవంత్ కక్షపూరితంగానే మాజీ సీఎం కేసీఆర్ పై ఆరోపణలు చేస్తున్నారని బీఆర్ఎస్ నేత హరీష్ రావు విమర్శించారు. అరుపులు, పెడబొబ్బలతో తాగునీటి కష్టాలు తీర్చలేరన్నారు. చర్చలకు నేను సిద్ధం. ఏ రోజు ఎక్కడికి రావాలో చెప్పు . మీ ఇంట్లోపెట్టినా తప్పకుండా వస్తా. ఆరు గ్యారంటీలు, 420 హామీలు, అభివృద్ధి పై చర్చించి నీ పిచ్చి ప్రేలాపనలను ఉతికి ఆరేసి చాకిరేవుపెడతా అని ట్వీట్ చేశారు.



# కేసీఆర్ హయాంలో రూ.1.81 లక్షల కోట్లు వృథా

### దక్షిణ తెలంగాణకు తీవ్ర అన్యాయం చేసిన బీఆర్ఎస్

### నీటిపారుదలశాఖలో విపరీతమైన అవకతవకలు

### నీటిలభ్యత ఉన్నా ప్రాజెక్టులు పూర్తిచేయలేదు.. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఫైర్

**హైదరాబాద్, మహా :** కేసీఆర్ సీఎంగా ఉన్న సమయంలో ఒక్క ఇరిగేషన్ శాఖలోనే రూ.1.81 లక్షల కోట్లు వెచ్చించినా కీలకమైన ప్రాజెక్టులను పూర్తి చేయడంలో విఫలమైందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తీవ్రస్థా యి లో విరుచుకుపడ్డారు. దీంతో నల్గొండ, మహబూబ్‌నగర్ జిల్లాల్లో 103 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యం నిరుపయోగంగా ఉందని ప్రకటనలో పేర్కొన్నారు. 'ఇరిగేషన్ ప్రాజెక్టుల పేరుతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజాధనాన్ని దోచుకుంది. తెలంగాణకు హక్కుగా ఉన్న కృష్ణా బేసిన్ వాటాను కోల్పోయాం. కేసీఆర్ పాలనలో అవినీతి, దుర్వినియోగంతో రైతులు నష్టపోయారు' అని పేర్కొన్నారు. గత ప్రభుత్వం కీలక ప్రాజెక్టులను పూర్తిచేయడంలో విఫలం కావడంతో కృష్ణా జలాల్లో తెలంగాణ వాటా చేజారిపోయిందని పేర్కొన్నారు. శ్రీశైలం, నాగార్జునసాగర్ రిజర్వాయర్‌ల నుంచి నీటి లభ్యత ఉన్నా, తెలంగాణ సాగునీటి ప్రాజెక్టులు సగంలో నిలిచిపోవడంతో సరిపడా నీటిని నిల్వ చేసుకోలేకపోయిందని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో సాగునీటి విషయంలో సీరియస్‌గా ఉండి ఉంటే ఈ రోజు ఈ పరిస్థితి ఉండేది కాదని మండిపడ్డారు. రూ.1.81 లక్షల కోట్లు ఎక్కడికి పోయింది? రిజర్వాయర్లు ఎందుకు అసంపూర్తిగా ఉన్నాయి? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం నష్టాన్ని శుభ్రం చేసి ఫలితాలను అందజేస్తుందని హామీ ఇచ్చారు. గత పాలనలో అతి పెద్ద వైఫల్యాలలో పాలమూరురంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌ఉందని తెలిపారు.

# ఎఫ్‌బీఐ డైరెక్టర్‌గా కాశ్ పటేల్

**మహా:** అమెరికా దర్యాప్తు సంస్థ ఫెడరల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (ఎఫ్బీఐ) డైరెక్టర్‌గా భారతీయ అమెరికన్ కాశ్ పటేల్ నియామకానికి సెనెట్ ఆమోదం తెలిపింది. 5149 ఓట్ల తేడాతో ఆయన నియామకం జరిగింది. ఎఫ్బీఐ డైరెక్టర్ పదవి చేపట్టిన తొలి హిందూ, భారతీయ అమెరికన్‌గా ఆయన నిలిచారు. అమెరికన్లకు హాని చేయాలని చూస్తే సహించబోనని ఈ సందర్భంగా ఎక్స్ వేదికగా ఓ పోస్ట్ చేశారు. 'ఎఫ్‌బీఐ తొమ్మిదో డైరెక్టర్‌గా నన్ను నియమించడం ఎంతో గౌరవంగా ఉంది. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, అటార్నీ జనరల్ పామ్ బోండికి నా కృతజ్ఞతలు. ప్రభుత్వ ఉద్యోగుల నుంచి 9/11 దాడుల వరకు ఎఫ్బీఐకు ఎంతో ఘనమైన చరిత్ర ఉంది. రాజకీయంగా మారిన న్యాయవ్యవస్థ కారణంగా ఎఫ్బీఐపై ప్రజల్లో విశ్వాసం పోయింది. ఈ రోజుతో అది ముగిసిపోయిన అధ్యాయం.

దేశ ప్రజలకు పారదర్శకంగా, జవాబుదారీగా ఉండేందుకు బ్యూరో కట్టుబడి ఉంది. దేశం గర్వించే విధంగా ఎఫ్‌బీఐని పునర్నిర్మిస్తాం. అమెరికన్లకు ఎవరైనా హాని చేయాలని చూస్తే, వారి అంతు చూస్తాం' అని కాశ్ పేర్కొన్నారు. ఎఫ్బీఐ డైరెక్టర్గా కాశ్ పటేల్ను ఆమోదించేందుకు సెనేట్ గురువారం ఓటింగ్ నిర్వహించింది. అనుకూలంగా 51 ఓట్లు రాగా, 49మంది వ్యతిరేకించారు. అయితే 49మందిలో ఇద్దరు రిపబ్లికన్ సనేటర్లు కూడా ఉన్నారు. ఇక ప్రతిపక్ష డెమొక్రట్లు కూడా కాశ్ నియామకంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో రెండు ఓట్ల తేడాతో కాశ్ నియామకం జరిగింది. అధ్యక్షుడు ట్రంప్‌నకు వీరవిధేయుడిగా కాశ్‌కు పేరుంది. పటేల్ కుటుంబ మూలాలు గుజరాత్‌లో ఉన్నాయి. ఆయన తల్లిదండ్రులు తూర్పు ఆఫ్రికాలో పెరిగారు. తండ్రి ఉగాండాలో నియంత. ఈదీ అమిన్ బెదిరింపుల కారణంగా అమెరికాకు వలస వచ్చారు. 1980లో న్యూయార్క్‌లోని గార్డెన్ సిటీలో పటేల్ జన్మించారు. యూనివర్సిటీ ఆఫ్ రిచ్‌మాండ్‌లో గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. ఆ తర్వాత యూనివర్సిటీ కాలేజ్ లండన్‌లో న్యాయవిద్యను పూర్తి చేశాడు. ఆ తర్వాత ఓ లా సంస్థలో పని చేయాలనుకున్నా కొలువు లభించలేదు. దీంతో మియామీ కోర్టుల్లో పబ్లిక్ డిఫెండర్‌గా పనిచేసి వివిధ హోదాల్లో సేవలందించారు.

## ఎల్ఆర్ఎస్ పేరుతో

# సర్కార్ కొత్త దుకాణం

### రూ.50 వేల కోట్ల దోపిడీకి ప్లాన్

### కులగణనతో కాంగ్రెస్ కొరివితో తలగోక్కుంది

### బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు

**కరీంనగర్, మహా:** ఎల్ఆర్ఎస్ పేరుతో తెలంగాణ సర్కార్ కొత్త దుకాణం పెట్టిందని కేంద్ర మంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. శుకరవారం ఆయన పెద్దపల్లి జిల్లా కేంద్రంలో కరీంనగర్ నిజామాబాద్ ఆదిలాబాద్ మెదక్ పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఎల్ఆర్ఎస్ పేరుతో ప్రభుత్వం రూ.50 వేల కోట్ల దోపిడీకి ప్లాన్ చేస్తోందని ఆరోపించారు. రాష్ట్రంలో అన్ని వర్గాలు కాంగ్రెస్ పార్టీ పై తీవ్ర ఆగ్రహంతో రగిలిపోతున్నాయని.. ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా కాలయాపన చేస్తోందని మండిపడ్డారు. ఆరు గ్యారంటీలు అంటూ ఎన్నికల ముందు ఊదరగొట్టి ఒక్క హామీని కూడా సక్రమంగా అమలు చేయలేకపోయారని కామెంట్ చేశారు. రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో అతి తక్కువ కాలంలోనే ప్రజా వ్యతిరేకతను ఎదుర్కొంటున్న అధికార కాంగ్రెస్ పార్టీకి ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గాలతో పాటు నిరుద్యోగ యువత గుణపాఠం చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. హస్తం పార్టీకి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి కరువయ్యారని ఎద్దేవా చేశారు. దేశంలో అధికార పార్టీకి అభ్యర్థులు కరువు



అవ్వడం కేవలం తెలంగాణ లోనే చూస్తున్నామని సెటైర్లు వేశారు. ఇక బీఆర్ఎస్ పార్టీ కి భయంతో పోటీ నుంచి తప్పుకుందని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో అన్ని వర్గాలు బీజేపీ వైపే ఉన్నాయని.. మొదటి ప్రధాన్యతా ఓటుతోనే 3 ఎమ్మెల్సీ స్థానాలను గెలుస్తామని ఆయన జోస్యం చెప్పారు. కులగణన విషయంలో కాంగ్రెస్ కొరివితో తలగొక్కుందని కామెంట్ చేశారు. ముస్లింలను తీసుకొచ్చి బీసీల్లో కలిపారని ధ్వజమెత్తారు. ఇప్పటికైనా ప్రభుత్వం బీసీ కేటగిరి నుంచి తొలగించి 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ముస్లింలను తొలగిస్తేనే రిజర్వేషన్ల ఆమోదానికి ప్రయత్నం చేస్తామని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు ఎంతో ఇచ్చిందని.. నిధుల విషయంలో ఎక్కడైనా తాను చర్చకు సిద్ధమని బండి సంజయ్ సవాల్ విసిరారు.

## మోదీపై వ్యాఖ్యల అర్థమేంటో రేవంత్ రెడ్డి చెప్పాలి

### మతపరమైన రిజర్వేషన్లకు బీజేపీ వ్యతిరేకం


### పురందేశ్వరి విమర్శలు

**కరీంనగర్, మహా:** ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని ఏపీ బీజేపీ అధ్యక్షురాలు, ఎంపీ పురందేశ్వరి విమర్శించారు. తెలంగాణలో రాబోయే రోజుల్లో బీజేపీ అధికారంలోకి రాబోతున్నదని ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం కరీంనగర్‌లో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో పురంధేశ్వరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రధాని కులంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు సరికాదని, మోడీ లీగలీ కన్వర్టెట్ అంటే అర్థమేంటో రేవంత్ రెడ్డి చెప్పాలని డిమాండ్ చేశారు. బీసీలను అవమానపరిచేలా రేవంత్ మాట్లాడారన్నారు. బీసీల్లో ముస్లింలను చేర్చడాన్ని ప్రజలు ఆలోచించాలన్నారు. మతపరమైన రిజర్వేషన్లకు బీజేపీ వ్యతిరేకం అన్నారు. కేంద్ర బడ్జెట్ లో అన్ని రాష్ట్రాలకు సమాన వాటా దక్కిందన్నారు. కృష్ణానీటి వివాదం రెండు రాష్ట్రాల ప్రభుత్వాలు చూసుకుంటాయని వివాదాల పరిష్కారానికి కృష్ణా ట్రైబ్యునల్ ఉందన్నారు. తెలంగాణలో ఆయుష్మాన్ భారత్ అమలు చేయడంలేదన్నారు. ఈ పథకాన్ని రాష్ట్రంలో అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం పేదలు, వృద్ధులను కాంగ్రెస్ ప్రభుత్వం వంచిస్తోందని ఆరోపించారు

# జర్నలిస్టులకి ఆరోగ్య, జీవిత బీమా

(మొదటిపేజీ తరువాయి)

ప్రభుత్వ ఉద్యోగుల హెల్త్ స్కీం లో జర్నలిస్టుల హెల్త్ స్కీం కలిపి అన్ని ప్రయివేట్ , కార్పొరేట్ హాస్పిటల్స్ లో జర్నలిస్టులకు ఉచిత వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. రైతుల కోసం రైతు బీమా అమలు చేస్తున్నట్లు.. అక్రిడేటెడ్ జర్నలిస్టులందరికీ జర్నలిస్టు బీమా కింద జీవిత బీమా అమలు చేయాలని కోరారు. ఏదైనా కారణాలతో జర్నలిస్ట్ లు మరణిస్తే వారి కుటుంబాలకు... పరిహారం కింద రూ.5 లక్షల నుండి రూ.10 లక్షలు అందేలా ప్రభుత్వం జర్నలిస్టు బీమా పథకం తీసుకురావాలని కోరారు. వీటిపై సానుకూలంగా స్పందించిన డిప్యూటీ సీఎం ... జర్నలిస్టుల ఆరోగ్య బీమా, జీవిత బీమా, హెల్త్ కార్డులపై తగిన నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనారోగ్యంతో ట్రీట్మెంట్ తీసుకుని ఇంటి దగ్గర రెండు మూడు నెలలు రెస్ట్ లో ఉండే జర్నలిస్టులకూ కుటుంబ పోషణ కోసం ఆర్థిక సహకారం అందించే విషయాన్ని పరిశీలిస్తున్నామన్నారు. ఇళ్ల సమస్య కోర్టు పరిధిలో ఉన్నందున, ఎలా ముందుకు వెళ్లాలనే దానిపై నిపుణులతో చర్చిస్తామన్నారు.



## నీటివాటాల్లో తెలంగాణకు కేంద్రం అన్యాయం

### బీఆర్ఎస్ నేతల మాటలు హాస్యస్పదం

### మండిపడ్డ ఎమ్మెల్సీ కోదండరాం

**హైదరాబాద్, మహా:** తెలంగాణకు న్యాయంగా దక్కాల్సిన నీటి వాటాను ఇవ్వకుండా కేంద్ర ప్రభుత్వం మోసం చేసిందని ఎమ్మెల్సీ కోదండరాం మండిపడ్డారు. కృష్ణా జలాలపై తెలంగాణ ఏపీ మధ్య జరుగుతున్న చర్చలు.. దానిపై కేంద్రం స్పందనపై ఎమ్మెల్సీ కోదండరాం స్పందించారు. శుక్రవారం హైదరాబాద్ లో మీడియా సమావేశంలో మాట్లాడిన ఆయన.. తెలంగాణ ఉద్యమానికి మూల కారణాలైన వాటిలో నీళ్ళ పంపకం ఒకటి అన్నారు. కృష్ణా జలాల నీటి వివాదంపై గత పదేళ్ళు అధికారంలో ఉండి కూడా మాట మాట్లాడకుండా ఉన్న బీఆర్ఎస్ నేతలు.. ఇపుడు ప్రతిపక్షంలోకి వచ్చేసరికి తాము పోరాటం చేస్తామని ముందుకు రావడం హాస్యాస్పదమన్నారు. గత పదేళ్లలో మీరు మౌనం వహించడం వల్లే.. ఈరోజు ఈ పరిస్థితి ఏర్పడిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ఎనికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, టీజేఎస్ తరపున గట్టిగానే నిలదీస్తామని స్పష్టం చేశారు. తెలంగాణలో ప్రస్తుతం జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ టీజేఎస్ మద్ధతు కోరిందని కోదండరాం మీడియాకు తెలియజేశారు.

# చైనాలో మరో కరోనా

### గబ్బిలాల్లో కరోనా లాంటి మహమ్మారి గుర్తింపు

**మహా:** కొవిడ్ వైరస్‌కు పుట్టినిల్లుగా భావించే చైనాలో మరో కొత్త వైరస్ వెలుగుచూసిందన్న వార్తలు.. యావత్ ప్రపంచాన్ని మరోసారి భయాందోళనలకు గురి చేస్తున్నాయి. హెచ్‌కెయూ5 కోవ్ 2 వైరస్‌ను గబ్బిలాల్లో గుర్తించినట్లు పరిశోధకులు వెల్లడించారు. కరోనా వైరస్‌కు కారణం అయిన సార్స్ కోవ్2ను తాజా హెచ్‌కెయూ5 కోవ్ 2 వైరస్ పోలి ఉన్నట్లు తేల్చారు. ఈ హెచ్‌కెయూ5 కోవ్ 2 వైరస్.. జంతువుల నుంచి మానవులకు సంక్రమించే ముప్పు ఉన్నట్లు చెబుతుండటం తీవ్ర సంచలనంగా మారింది. చైనాలో వెలుగు చూసిన ఈ హెచ్‌కెయూ5 కోవ్ 2 వైరస్.. కొవిడ్ 19కి కారణం అయిన SARSCoV2 వైరస్‌ను పోలి ఉన్నట్లు పరిశోధనల్లో గుర్తించారని హాంకాంగ్‌కు చెందిన సౌత్‌చైనా



మార్నింగ్ పోస్ట్ పత్రిక తాజాగా ఒక కథనాన్ని ప్రచురించింది. కరోనా వైరస్‌ల గురించి గబ్బిలాలపై అనేక పరిశోధనలు చేసి "బ్యాట్ ఉమెన్" అనే పేరు గాంచిన ప్రముఖ చైనా వైరాలజిస్ట్ షీ ఝెంగ్‌లీ.. ఈ పరిశోధనా బృందానికి నేతృత్వం వహించారు. ఇందులో గాంఘ్జౌ లేబోరేటరీ, గాంఘ్జౌ అకాడమీ ఆఫ్ సైన్సెస్, వుహాన్ యూనివర్సిటీతో పాటు వుహాన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీకి చెందిన శాస్త్రవేత్తలు సభ్యులుగా ఉన్నారు.

# ప్రభుత్వం నుండి మనీ ప్రతిపక్షానికి పని


### సీఎం వద్ద కోవర్ట్ అధికారుల లిస్ట్

### మంత్రుల పేషీల్లోనే కాదు.. సీఎంవోలో కూడా..

### సంచలనంగా మారిన రిపోర్ట్

### ఏరివేతకు రంగం సిద్ధం.. ఇలాంటి వారివల్లే చెడ్డపేరు వస్తుందంటున్న అధికారపార్టీ నేతలు

**హైదరాబాద్, మహా:** రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక.. బీఆర్ఎస్ ప్రభుత్వంలో కీలకపోస్టుల్లో ఉన్నవారే మళ్ళీ దాదాపు అదే ప్రాధాన్య పోస్టుల్లో కొనసాగుతున్నారు. కొందరిని ప్రభుత్వం ఏరికోరి ఇతర శాఖల నుండి తెచ్చుకున్నా.. వారు కూడా వీరిలాగా మారిపోయారు. దీంతో సర్కారుకు సంకటస్థితి ఏర్పడింది. సచివాయలంతో పాటు వివిధ శాఖల్లో ప్రభుత్వ సమాచారం.. కీలక పెద్దలకు తెలియకుండానే, ప్రతిపక్ష నేతలకు చేరవేస్తున్న వారి సమాచారం, జిల్లా అధికారులకు ఫోన్లు చేసి ప్రతిప



క్ష నేతలకు ప్రభుత్వపెద్దల మాటగా చెప్పి పనులు చేయాలని ఆదేశిస్తున్న వారి వివరాలు సీఎం వద్దకు చేరాయి. ఈ జాబితా సీఎం వద్దకు చేరడం, ఇటీవల ఢిల్లీలో జరిగిన సమీక్షల నేపథ్యంలో ఐఏఎస్, ఐపిఎస్ లు కొందరు తప్పుచేస్తున్నారని, ఫీల్డ్ లో తిరగడం లేదని సుతిమెత్తగా ప్రస్తావించారు. ఇదే అఖిలభారత సర్వీసు అధికారుల్లో కలకలం రేపింది. అయితే ఆ తర్వాత కూడా వారు పాత పంథాలోనే పనులు చేస్తున్నట్లు ప్రభుత్వానికి సమాచారముంది. దీంతో కోడ్ ముగియగానే కొందరిని తప్పించాలని, మరికొందరిని మందలించాలని సీఎం భావిస్తుననట్లు తెలుస్తోంది.

**అధికారుల వల్లే చెడ్డపేరు**

రాష్ట్రంలో అధికారుల తీరు వల్లే ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందని కాంగ్రెస్ నేత మధుయాష్కీ గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం ఆయన మీడియా ప్రతినిధులతో చిట్ చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో పెత్తనం చేసిన అధికారులే ఇప్పుడూ ఉన్నారు.. ప్రతిపక్ష పార్టీతో కుమ్మక్కై ప్రభుత్వ సమాచారాన్ని లీక్ చేస్తున్నారని సంచలన ఆరోపణలు చేశారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో కీలకంగా వ్యవహరించిన వారిని పక్కన పెట్టాలని ప్రభుత్వ పెద్దలకు సూచించారు. ప్రస్తుతం చాలా చోట్ల ఇంటలిజెన్స్ ఫెల్యూర్ ఉందని అన్నారు. అవినీతి అధికారుల లిస్ట్ సీఎం రేవంత్ రెడ్డి దగ్గరకు చేరింది.. ఇక వారిపై చర్యలు తీసుకోవాల్సిన సమయం ఆసన్నమైందని తెలిపారు. సోమేశ్ కుమార్ బాగోతం ఇంకా బయటపడాలి.. సోమేశ్ అండతోనే జీఎస్టీ కుంభకోణం జరిగిందని వెల్లడించారు. రాష్ట్రంలో విచారణ చేయాల్సిన అధికారులే అవినీతికి పాల్పడటంతో విచారణకు సమయం పడుతోందని అన్నారు.

## బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్‌కు మెటా భారీ షాక్

**మహా:** గోషామహల్ బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్‌కు టెక్ దిగ్గజ సంస్థ మెటా షాక్ ఇచ్చింది. ప్రముఖ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్స్ ఫేస్ బుక్, ఇన్‌స్టాగ్రామ్‌ల నుంచి రాజాసింగ్ ఖాతాను తొలగించింది. ఇటీవల ఆయన ద్వేషపూరితంగా పోస్టులు చేయటమే ఇందుకు కారణంగా తెలుస్తోంది. కాగా, రాజాసింగ్‌కు ఫేస్ బుక్ పేజీల్లో 10 లక్షలకు పైగా, ఇన్‌స్టాలో లక్షా 55 వేల మంది ఫాలోవర్స్ ఉన్నారు. అయితే, దీనిపై స్పందించిన రాజాసింగ్ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఫిర్యాదుతోనే ఈ చర్యలు తీసుకున్నారని ఆరోపించారు. హిందువులను లక్ష్యంగా చేసుకుని సెలెక్టివ్ సెన్సార్‌షిప్ దాడి చేస్తోందని విమర్శించారు. తనతో పాటు తన కుటుంబసభ్యులు, స్నే



హితులు, మద్దతుదారుల అకౌంట్లను బ్లాక్ చేశారని ఎక్స్‌లో ఎమ్మెల్యే పేర్కొన్నారు.

## భారత ఎన్నికలు అమెరికా జోక్యంపై..

# స్పందించిన విదేశాంగ శాఖ




**న్యూఢిల్లీ:** భారత ఎన్నికలు అమెరికాజోక్యంపై.. విదేశాంగశాఖ స్పందించింది. భారతదేశ ఎన్నికల్ని ప్రభావితం చేయాలనే ఉద్దేశ్యంతో, 21 మిలియన్ డాలర్లను గత అమెరికా ప్రభుత్వం కేటాయించిందని ఇటీవల అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆరోపించారు. ఈ ఆరోపణలపై ఇప్పటికే బీజేపీ, కాంగ్రెస్‌పై తీవ్ర విమర్శలు చేస్తోంది. ‘‘కాంగ్రెస్ ఎకో సిస్టమ్’’, రాహుల్ గాంధీలు ఈ నిధుల్ని వాడుకున్నారని బీజేపీ ఆరోపిస్తోంది. ఈ నేపథ్యంలో తాజాగా ట్రంప్ ఆరోపణలపై కేంద్ర ప్రభుత్వం స్పందించింది. విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ మాట్లాడుతూ..‘‘ ఈ ఆరోపణలు తీవ్ర ఆందోళనకరమైనవి’’గా అభివర్ణించారు. సంబంధిత అధికారులు వీటిని పరిశీలిస్తున్నట్లు చెప్పారు. “అమెరికా కార్యకలాపాలు ,నిధులకు సంబంధించి అమెరికా పరిపాలన విడుదల చేసిన సమాచారాన్ని మేము చూశాము. ఇవి స్పష్టంగా చాలా బాధ కలిగించేవి. ఇది భారతదేశ అంతర్గత వ్యవహారాల్లో విదేశీ జోక్యం గురించి ఆందోళనలకు దారితీసింది” అని చెప్పారు. ప్రభుత్వం ఈ విషయాన్ని చురుకుగా పరిశీలిస్తోందని, ఈ దశలో వివరణాత్మక బహిరంగ ప్రకటన చేయలేమని అన్నారు.

# రాష్ట్రంలో ఎరువుల లభ్యతపై సమీక్ష

### వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల అధ్యక్షతన సమావేశం
### యూరియా సరఫరాపై కేంద్రాన్ని తిరిగి కోరిన రాష్ట్ర ప్రభుత్వం
### రైతుల అవసరాలను పరిగణనలోకి తీసుకుని సరఫరా కొనసాగింపు
### వ్యవసాయశాఖ కమిషనరేట్ అధికారులతో సమీక్ష సమావేశం



**హైదరాబాద్ మహా:** రాష్ట్రవ్యాప్తంగా ఎరువుల సరఫరా, లభ్యత, రైతుల అవసరాలపైనా, కేంద్రం కేటాయించిన యూరియా నిల్వలపైనా రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో యూరియా నిల్వలు, సరఫరా, కేంద్రం నుంచి వచ్చిన కేటాయింపులపై అధికారులు సమగ్రంగా వివరించారు. రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఎరువుల లభ్యతను మరింత మెరుగుపరిచేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు.

**యూరియా వాడకంలో అత్యధికంగా ....**

వ్యవసాయశాఖ సంచాలకులు మాట్లాడుతూ, గత ఐదు సంవత్సరాలలో అత్యధికంగా 2022 23 యాసంగిలో 9.80 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా వాడకం నమోదైందని తెలిపారు. ఈ గణాంకాలను ప్రామాణికంగా తీసుకుని, రైతులకు అవసరమైనంత మేరకు యూరియా అందుబాటులో ఉంచేందుకు ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేసిందని వెల్లడించారు.

**కేంద్రం నుంచి సరఫరాలో తగ్గుదల**

అక్టోబర్ 1 నుండి ఇప్పటివరకు కేంద్రం రాష్ట్రానికి 8.54 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కేటాయించినప్పటికీ, కేవలం 6.73 లక్షల మెట్రిక్ టన్నులే సరఫరా చేయబడిందని వ్యవసాయశాఖ అధికారులు తెలిపారు. సీజన్ ప్రారంభంలోనే ఈ విషయాన్ని కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లగా, రాష్ట్ర అవసరాలను గుర్తించి ఎప్పటికప్పుడు సరఫరా చేయడానికి భరోసా ఇచ్చినప్పటికీ, ఫిబ్రవరి నెలలో 45 వేల మెట్రిక్ టన్నుల యూరియా తక్కువగా రావడం జరిగిందని వెల్లడించారు.

**రాష్ట్ర ప్రభుత్వ చర్యలు**

రాష్ట్ర ప్రభుత్వం ఎరువుల సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుందని మంత్రి తెలిపారు. అక్టోబర్ 1 నాటికి రాష్ట్రంలో 3.08 లక్షల మెట్రిక్ టన్నుల ప్రారంభ నిల్వలు ఉండగా, ప్రస్తుతం 1.30 లక్షల మెట్రిక్ టన్నుల నిల్వలు ఉన్నాయని, అవి ఆయా జిల్లాల అవసరాలను పరిగణనలోకి తీసుకుని సరఫరా చేయనున్నట్లు తెలిపారు.

**కేంద్రానికి లేఖ రాసిన రాష్ట్ర ప్రభుత్వం**

ఈ నెలలో రాష్ట్రానికి రావాల్సిన యూరియా వెంటనే అందించేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ, కేంద్ర రసాయనాలు మరియు ఎరువుల శాఖ మంత్రికి లేఖ రాశామని మంత్రి వెల్లడించారు. రాష్ట్రానికి కేటాయించిన యూరియాను పూర్తి స్థాయిలో సరఫరా చేయాలని కోరుతూ కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు కొనసాగుతున్నాయని తెలిపారు.

**రైతులకు మంత్రి విజ్ఞప్తి**

రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, వారి అవసరానికి అనుగుణంగా మాత్రమే ఎరువులను కొనుగోలు చేయాలని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో యూరియా నిల్వలు ప్రస్తుతం సరిపడా ఉన్నాయని, అవసరమైన చోట వితరణ సమయానికి సరఫరా చేయడానికి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని తెలిపారు. ఈ సమావేశంలో వ్యవసాయశాఖ సంచాలకులు గోపి, కమిషనరేట్ అధికారులు పాల్గొన్నారు.



# బండి సంజయ్‌కి మతి భ్రమించింది

### కాంగ్రెస్ నేత, ఫిషరీస్ చైర్మన్ మెట్టు సాయి కుమార్ ఘాటు వ్యాఖ్యలు

మహా, హైదరాబాద్: కేంద్ర మంత్రి బండి సంజయ్‌కు మతి భ్రమించిందని, అందుకే నోటికి ఏది వస్తే అది మాట్లాడుతున్నారని కాంగ్రెస్ నేత, ఫిషరీస్ చైర్మన్ మెట్టు సాయి కుమార్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం గాంధీ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ.. బండి సంజయ్‌కి ట్రైనింగ్ అవసరమని తీవ్ర విమర్శలు చేశారు. పదే పదే కాంగ్రెస్ పార్టీ మీద విరుచుకు పడటం సరికాదని సూచించారు. ముందు మీ బీజేపీలో జరిగే అంతర్గత విభేదాల మీద దృష్టి పెట్టండి.. అంటూ విమర్శించారు. ఏది పడితే అది మాట్లాడి కేంద్ర మంత్రిగా ఉన్న మీ పరువు తీసుకోకండి.. అని హితువు పలికారు. మీ నాయకత్వాన్ని మీ పార్టీ వాళ్ళు, మీ ఎనిమిది మంది ఎమ్మెల్యేలే పట్టించుకోవడం లేదన్నారు. మీకు రాజకీయ శిక్షణ కావాలంటే గాంధీ భవన్‌లో ఇస్తాం.. అని తీవ్ర విమర్శలు చేశారు. ముందు 8 మంది బీజేపీ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలోకి రాకుండా చూసుకో.. అంటూ ఎద్దేవా చేశారు. బండి సంజయ్ నేర్చుకోవాల్సింది చాలా ఉందని, బీజేపీలో అజ్ఞానులు కోకొల్లలుగా ఉన్నారని ఫైర్ అయ్యారు. నేడు మనిషివా.. బీజేపీ నాయకుడివా..? అన్న విధంగా పరిస్థితి ఉందని ఘాటు వ్యాఖ్యలు చేశారు.

## యాదగిరిగుట్ట మహా కుంభాభిషేకం కార్యక్రమానికి కేసీఆర్‌కు ఆహ్వానం



**మహా:** యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి మహా కుంభాభిషేకం కార్యక్రమానికి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు ఆహ్వానం అందింది. ఫిబ్రవరి 23న స్వర్ణ విమాన గోపుర మహా కుంభాభిషేకం కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలోనే ఆలయ పూజారులు కేసీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు. అలాగే మార్చి 1 నుంచి 11వ తేదీ వరకు జరగనున్న లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలకు సైతం హాజరు కావాల్సిందిగా కోరారు. ఈ మేరకు ఎర్రవెల్లి నివాసంలో ఆయనకు ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు వేద మంత్రాలతో కేసీఆర్‌కు ఆశీర్వచనం పలికారు. ఆలయ ప్రధాన అర్చకులు వెంకటేశ్వరాచార్యులు, డీఈఓ భాస్కర్, ముఖ్య అర్చకులు నరసింహ మూర్తి, కిరణ్ కుమారాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

# పెరగనున్న ఇంజినీరింగ్ ఫీజులు

### ప్రతిపాదనలు సమర్పించిన కాలేజీలు.. మొత్తం 157 కాలేజీల రిక్వెస్ట్



**హైదరాబాద్, మహా :** తెలంగాణలోని ఇంజినీరింగ్ కాలేజీలు ఫీజులు సవరించాలని కోరుతూ తెలంగాణ అడ్మిషన్ అండ్ ఫీ రెగ్యులేటరీ కమిటీ (టీఏఎఫ్ఆర్సీ) దరఖాస్తులు చేసుకున్నాయి. ఈ ప్రతిపాదనలపై టీఏఏఎఫ్ఆర్సీ ఫిబ్రవరి 25న కాలేజీల వారీగా రివ్యూ చేయనుంది. మొత్తం 157 కాలేజీలు ప్రతిపాదనలతో కూడిన దరఖాస్తులు చేసుకున్నాయి. తాజాగా యాజమాన్యాలు చేసిన ప్రతిపాదనల ప్రకారం వీటిల్లో అడ్మిషన్ పొందాలంటే ఏటా లక్షన్నర నుంచి రూ.2 లక్షలు చెల్లించాల్సి ఉంటుంది. మూడేండ్ల బ్లాక్ పీరియడ్ కు సంబంధించి కాలేజీలు 50 నుంచి 100 శాతం పెంపునకు ప్రతిపాదనలు పంపాయి. కొత్త టారిఫ్ 2022 2026 విద్యాసంవత్సరం నుంచి అమలు చేయాలని కోరాయి. రాష్ట్రంలోని ఇంజినీరింగ్ కాలేజీల నుంచి ఫీజుల సవరణపై ప్రతిపాదనలు స్వీకరించిన తెలంగాణ అడ్మిషన్ అండ్ ఫీ రెగ్యులేటరీ కమిటీ ఫిబ్రవరి 25 నుంచి కాలేజీల వారీగా రివ్యూ చేయనుంది. ఆ తర్వాత తుది నిర్ణయం ప్రకటిస్తుంది.

# ఆకతాయిల ఆటకట్టించిన షీ టీమ్స్



### హైదరాబాద్‌లో 247 మంది అరెస్ట్!

### ఎగ్జిబిషన్లలో సీసీ ఫుటేజ్ ఆధారంగా పట్టుకున్న పోలీసులు

**హైదరాబాద్, మహా:** హైదరాబాద్ పోలీసులు ఆకతాయిల ఆట కట్టిస్తున్నారు. పబ్లిక్ ప్లేసుల్లో న్యూసెన్స్ చేయడంతోపాటు ఉత్సవాలు, ఎగ్జిబిషన్స్‌లో మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్న వారిని గుర్తించి అరెస్టు చేస్తున్నారు. ఇందులో కొంతమందిని జైలుకు పంపిస్తుంటే మరికొంతమందికి కౌన్సిలింగ్ ఇచ్చి పంపిస్తున్నారు. ఇందులో భాగంగానే ఇటీవల గణపతి ఉత్సవాల్లో పలువురిని అరెస్ట్ చేసిన పోలీసులు తాజాగా చిల్లర పనులు చేస్తున్న వారిని భారీ సంఖ్యలో అరెస్ట్ చేయడం సంచలనం రేపుతోంది. ఈ మేరకు నాంపల్లిలో జరిగిన నుమాయిష్ 2025 ఎగ్జిబిషన్‌లో మహిళలతో అసభ్యంగా ప్రవర్తించిన 247 మందిని ‘షీ టీమ్స్’ అరెస్టు చేశాయి. మహిళలను తాకడం, కావాలనే టచ్ చేయడం, విజిల్స్ వేయడం వంటి పిచ్చి పనులు చేసిన వారందరినీ సీసీటీవీ ఫుటేజీ ఆధారంగా గుర్తించి అదుపులోకి తీసుకున్నట్లు డీసీపీ తెలిపారు. 'జనవరి 3 నుంచి ఫిబ్రవరి 17 వరకు నుమాయిష్ జరిగింది. ఈ ఎగ్జిబిషన్ లో మొత్తం 37 కేసుల్లో చట్టపరమైన చర్యలు తీసుకున్నాం. ఇద్దరికి 2 రోజుల జైలు శిక్ష విధించాం. 33 మందికి రూ.1,050 చొప్పున జరిమానా విధించాం. నిందితుల్లో 190 మందిని హెచ్చరించి వదిలేశాం. మరో 20 కేసులపై విచారణ జరుగుతోంది. మొత్తం 247 మంది ఆకతాయిల్లో 223 మంది మేజర్లుండగా 24 మంది మైనర్లున్నట్లు లిస్ట్ రిలీజ్ చేశారు.

## మోదీపై వ్యాఖ్యల అర్థమేంటో

# రేవంత్ రెడ్డి చెప్పాలి

### మతపరమైన రిజర్వేషన్లకు బీజేపీ వ్యతిరేకం

### పురందేశ్వరి విమర్శలు



**కరీంనగర్, మహా:** ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని ఏపీ బీజేపీ అధ్యక్షురాలు, ఎంపీ పురందేశ్వరి విమర్శించారు. తెలంగాణలో రాబోయే రోజుల్లో బీజేపీ అధికారంలోకి రాబోతున్నదని ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం కరీంనగర్‌లో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో పురంధేశ్వరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రధాని కులంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు సరికాదని, మోడీ లీగలీ కన్వర్టెట్ అంటే అర్థమేంటో రేవంత్ రెడ్డి చెప్పాలని డిమాండ్ చేశారు. బీసీలను అవమానపరిచేలా రేవంత్ మాట్లాడారన్నారు. బీసీల్లో ముస్లింలను చేర్చడాన్ని ప్రజలు ఆలోచించాలన్నారు. మతపరమైన రిజర్వేషన్లకు బీజేపీ వ్యతిరేకం అన్నారు. కేంద్ర బడ్జెట్ లో అన్ని రాష్ట్రాలకు సమాన వాటా దక్కిందన్నారు. కృష్ణానీటి వివాదం రెండు రాష్ట్రాల ప్రభుత్వాలు చూసుకుంటాయని వివాదాల పరిష్కారానికి కృష్ణా ట్రైబ్యునల్ ఉందన్నారు. తెలంగాణలో ఆయుష్మాన్ భారత్ అమలు చేయడంలేదన్నారు. ఈ పథకాన్ని రాష్ట్రంలో అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం పేదలు, వృద్ధులను కాంగ్రెస్ ప్రభుత్వం వంచిస్తోందని ఆరోపించారు

# ఒకే వేదికపై ఫైర్ బ్రాండ్స్

### రేవంత్ రెడ్డి, డీకే అరుణ మాటామంతి

### సీఎం జిల్లాలో ఆసక్తికర పరిణామం



**మహా, హైదరాబాద్:** వారి మాటలు తూటాల్లా దూసుకుపోతుంటాయి.. ప్రత్యర్థి వర్గాల్లో గుబులు రేపుతుంటాయి. అలాంటి ఫైర్ బ్రాండ్స్ ఒకే వేదికపై ఆసీనులు కావడంలో సర్వత్రా ఉత్కంఠ.. అంతటా ఆసక్తికరం.. అందరి దృష్టి వారిద్దరిపైనే కేంద్రీకృతమైంది. పైగా రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీ మధ్య విమర్శల పర్వం.. మాటల యుద్ధం పీక్ స్థాయిలో నడుస్తోంది. సరిగ్గా ఇలాంటి వేళ ఇద్దరూ ఒకే వేదికపై సీఎం రేవంత్‌రెడ్డి, బీజేపీ ఎంపీ డీకే అరుణ అసీనులు కావడంతో సీన్ ఆసక్తికరంగా మారింది. శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నారాయణపేట జిల్లాలో పర్యటించారు. అప్పక్ పల్లెలో మహిళా సమాఖ్య పెట్రోల్ బంక్ ప్రారంభించారు. అనంతరం అక్కడి మహిళా సమాఖ్య సభ్యులతో సీఎం రేవంత్ రెడ్డి ముఖాముఖి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వేదికపై రేవంత్ రెడ్డితో పాటు ఎంపీ డీకే అరుణ, మంత్రి సీతక్క తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి, డీకే అరుణ సరదాగా మాట్లాడుకోవడం ఆసక్తిగా మారింది. ఈ నేపథ్యంలో ఉప్పు నిప్పుగా ఉన్న ఈ ఇరువురు నేతలు తాజాగా నారాయణపేట జిల్లా పర్యటనలో సరదాగా కనిపించడం అందరి దృష్టిని ఆకర్షించింది. తెలంగాణ రాజకీయాల్లో కాంగ్రెస్, బీజేపీ మధ్య విమర్శల పర్వం పీక్స్‌కు చేరుకుంది. ఏ చిన్న అవకాశం దొరికినా అధికార పక్షాన్ని ఇరుకున పెట్టేందుకు బీజేపీ నేతలు పంచ్ డైలాగులతో విరుచుకుపడుతున్నారు. ముఖ్యమంగా సీఎం రేవంత్ రెడ్డికి బీజేపీ ఎంపీ డీకే అరుణకు మధ్య రాజకీయ విభేదాలు అందరికీ తెలిసిందే. సందర్భం వస్తే ఇరువురు నేతలు ఒకరిపై మరొకరు విరుచుకుపడుతు రాజకీయాన్ని మరింత ఆసక్తిగా మారుస్తుంటారు. అటువంటిది ఈ ఇరువురు నేతలు ఇప్పుడు ఒకే వేదికను పంచుకోవడం సరదాగా ముచ్చటించుకోవడం రాష్ట్ర రాజకీయ వర్గాల్లో ఆసక్తిగా మారింది.




## అందాల పోటీలను

# అడ్డకుంటే ఖబడ్దార్

### మహిళల అభ్యున్నతికి ఏనాడైనా పాటుపడ్డారా?

### ఉనికి కోసమే రాజకీయ డ్రామాలు

### వీహెచ్‌పీ నేతలపై చామల మండిపాటు

**మహా, హైదరాబాద్:** వీహెచ్‌పీ నేతల వ్యాఖ్యలకు భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి తీవ్ర స్థాయిలో కౌంటర్ ఇచ్చారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ అందాల పోటీలను అడ్డుకొని వీహెచ్‌పీ నాయకులు తమ ఉనికిని కాపాడుకోవడానికి ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రపంచంలో మహిళలు అన్ని రంగాలలో పురుషులతో సమానంగా పోటీ పడుతున్నారని తెలిపారు. ఆర్ఎస్ఎస్, వీహెచ్‌పీలు మహిళల అభ్యున్నతికి ఏనాడు పాటు పడలేదని ఆరోపించారు. అందాల పోటీలు నిర్వహించే అవకాశం తెలంగాణ కు వస్తే అడ్డుకోవడం కరెక్ట్ కాదని అన్నారు. పోటీలను వ్యతిరేకించడం వీహెచ్‌పీ నేతలు మానుకోవాలని అన్నారు. ప్రపంచ దేశాలలో హైదరాబాద్‌కు ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రం అన్నింటిలో ముందంజలో ఉందని తెలిపారు. మహిళలకు అధిక ప్రాధాన్యతను ఇస్తున్నది రేవంత్ సర్కార్ అని అన్నారు. అందాల పోటీల వలన మహిళల్లో ఆత్మ విస్వాసం పెరుగుతుందని, మీ రాజకీయల కోసం ఇలాంటి స్టేట్మెంట్స్ మానుకోవాలని వీహెచ్‌పీ నేతలను హెచ్చరించారు.



# కుంభమేళాలో డిజిటల్ స్నానం

### ఒక్కొక్కరికీ రూ.1100.. ఇది యాపారం.. బాసూ

**మహా:** ప్రయాగ్ రాజ్ ఎంటర్ ప్రైజ్ పేరుతో దీపక్ గోయల్ అనే వ్యక్తి మహా కుంభమేళాలో డిజిటల్ స్నానం చేయించే పని చేస్తున్నాడు. వాట్సాప్ లో ఫొటోలు పంపితే వాటిని డిజిటల్ ప్రింట్ తీసుకుని త్రివేణీసంగమంలో ముంచుతున్నాడు. ఇందుకుగానూ ఒక్కొక్కరికీ రూ.1100 వసూలు చేస్తున్నాడు. ఈ వీడియో సోషల్ మీడియా లో వైరల్ అవుతుండగా, ఐడియా అదిరింది సర్ జీ అని కొందరు తెగ పొగిడేస్తున్నారు. మరికొందరు ధర్మాన్ని అపవిత్రం చేస్తారా అంటూ అగ్గిమీద గుగ్గిలమవుతున్నారు. డిజిటల్ స్నానం ఐడియా మాత్రం గోయల్‌కు కాసులు కురిపిస్తోంది.



# డొనాల్డ్ ట్రంప్ కుడిభుజంగా గుజరాతీ పటేల్

**అమెరికాలో 'ఫెడరల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (ఎఫ్‌బీఐ)'.. అంటే మన దేశంలో సీబీఐ లెక్క. అంతటి కీలకమైన విభాగానికి అధిపతిగా భారత సంతతికి చెందిన కశ్యప్ పటేల్‌ను నియమించడం ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. కశ్యప్ పటేల్ అమెరికాలో కాష్ పటేల్‌గా సుప్రసిద్ధుడు. ఫెడరల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ జూలై 26, 1908న యునైటెడ్ స్టేట్స్ న్యాయ శాఖకు చెందిన ప్రభుత్వ విభాగంగా స్థాపించబడింది. ఇది మొదట 1908లో బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ పేరుతో స్థాపించబడింది చివరికి 1935లో ఫెడరల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్‌గా మార్చబడింది.**

## ఎవరీ కాశ్ పటేల్?

డోనల్డ్ ట్రంప్‌కు అత్యంత నమ్మకమైన వ్యక్తులలో కాశ్ పటేల్ (44) ఒకరని చెబుతుంటారు. ట్రంప్ విజయం తర్వాత కాశ్ పటేల్‌ను అమెరికా గూఢచార సంస్థ అయిన సీఐఏ అధిపతిగా నియమిస్తారనే ఊహాగానాలు వెలువడ్డాయి. అయితే సీఐఏ చీఫ్‌గా జాన్ రాట్‌క్లిఫ్‌ను నియమిస్తున్నట్లు ట్రంప్ ప్రకటించారు. ఇప్పుడు కాశ్ పటేల్‌ను ఎఫ్‌బీఐ డైరెక్టర్‌గా నియమించాలని ట్రంప్ నిర్ణయించారు. అమెరికా రక్షణ శాఖ ప్రకారం.. కాశ్ పటేల్ అమెరికా తాత్కాలిక రక్షణ మంత్రి క్రిస్టఫర్ మిల్లర్‌కు చీఫ్ ఆఫ్ స్టాఫ్‌గా పనిచేశారు. అంతకుముందు ప్రెసిడెంట్‌కు డిప్యూటీ అసిస్టెంట్‌గా, జాతీయ భద్రతా మండలిలో ఉగ్రవాద నిరోధక విభాగం సీనియర్ డైరెక్టర్‌గా పనిచేశారు పటేల్.

ట్రంప్ హయాంలో జరిగిన కీలక ఆపరేషన్లలో పటేల్ ముఖ్యమైన పాత్ర పోషించారు. ఆ సమయంలోనే ఐసిస్ చీఫ్ అల్ బాగ్దాదీ, అల్ ఖైదాకు చెందిన ఖాసిమ్ అల్ రిమి మరణించారు. అమెరికన్ బందీలను సురక్షితంగా వెనక్కి తీసుకొచ్చారు. నేషనల్ ఇంటెలిజెన్స్ తాత్కాలిక డైరెక్టర్‌కు ప్రిన్సిపల్ డిప్యూటీగా కూడా పనిచేశారు పటేల్. ఆ హోదాలో ఆయన 17 ఇంటెలిజెన్స్ ఏజెన్సీల కార్యకలాపాలను పర్యవేక్షించారు. ప్రెసిడెంట్‌కు రోజువారీ బ్రీఫింగ్స్ ఇచ్చేవారు. జాతీయ భద్రతా మండలిలో చేరడానికి ముందు, పటేల్ ఇంటెలిజెన్స్‌పై శాశ్వత సెలెక్ట్ కమిటీకి సీనియర్ కౌన్సిల్‌గా పనిచేశారు. 2016 అమెరికా అధ్యక్ష ఎన్నికలను ప్రభావితం చేసేందుకు రష్యా క్యాంపెయిన్ చేసిందంటూ వచ్చిన ఆరోపణలపై జరిగిన విచారణకు పటేల్ నాయకత్వం వహించారు. కాశ్ పటేల్ ఇంటెలిజెన్స్ కమ్యూనిటీ, అమెరికా స్పెషల్ ఆపరేషన్స్ ఫోర్స్ కోసం సున్నితమైన కార్యక్రమాలను పర్యవేక్షించారు. ప్రపంచవ్యాప్తంగా ఇంటెలిజెన్స్, కౌంటర్ టెర్రరిజంపై పనిచేయడానికి బిలియన్ డాలర్ల నిధులను అందించే చట్టాన్ని ఆమోదించడానికి కూడా ఆయన చొరవ చూపారు. అమెరికా డిపార్ట్‌మెంట్ ఆఫ్ జస్టిస్‌కు టెర్రరిజం ప్రాసిక్యూటర్‌గానూ పనిచేశారు. పటేల్ న్యాయవాదిగా వృత్తిని ప్రారంభించారు. హత్యలు, మాదకద్రవ్యాల నుంచి సంక్లిష్టమైన ఆర్థిక నేరాల వరకు.. అనేక కేసులపై కోర్టులలో వాదించారు.

## కాశ్ పటేల్ పర్సనల్ లైఫ్

కాశ్ పటేల్ ఒక భారతీయ వలసదారు కుమారుడు. మీడియా కథనాల ప్రకారం.. ఆయన ఒక గుజరాతీ కుటుంబంలో జన్మించారు. కాశ్ పటేల్ తండ్రి ఒక అమెరికన్ ఏవియేషన్ కంపెనీలో పనిచేశారు. అమెరికా రక్షణ శాఖ ప్రకారం.. పటేల్ న్యూ యార్క్ వాసి. రిచ్‌మండ్ విశ్వవిద్యాలయంలో అండర్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. న్యూ యార్క్ తిరిగి వచ్చి న్యాయశాస్త్రంలో డిగ్రీ పట్టా పొందారు. యూకేలోని యూనివర్సిటీ కాలేజ్ లండన్‌కు చెందిన ఫ్యాకల్టీ ఆఫ్ లాస్ సంస్థ నుంచి అంతర్జాతీయ చట్టంలో సర్టిఫికేట్ పొందారు. పటేల్‌కు ఐస్ హాకీ ఆడటం ఇష్టం. ఆయనకు త్రిశూల్ అనే కంపెనీ ఉంది. ట్రంప్‌కు మద్దతుగా ఉన్న 'సేవ్ అమెరికా' విభాగానికి త్రిశూల్ కన్సల్టెంట్‌గా కూడా పనిచేసింది. "చాలామంది మాదిరిగానే నా తల్లిదండ్రులు కూడా చదువుపై దృష్టి పెట్టాలని చెప్పారు. నా మతం, వారసత్వంపై అవగాహన ఉండాలని సూచించారు. అందుకే నాకు భారతదేశంతో మంచి అనుబంధం ఉంది. నేను హిందూ కుటుంబంలో పెరిగాను కాబట్టి, మేం గుడికి వెళ్తాం. ఇంట్లో పూజలు చేస్తాం" అని ఒక పుస్తకంలో పేర్కొన్నారు పటేల్.



## తెలివైన అధికారి- ట్రంప్

"కాశ్ ఒక తెలివైన ప్రాసిక్యూటర్, దర్యాప్తు అధికారి, అమెరికా మొదటి వారియర్. అవినీతిని బయటపెట్టడం, న్యాయాన్ని కాపాడటం, అమెరికన్లను సంరక్షించడంలోనే ఆయన వృత్తి సాగింది" అని ట్రంప్ తెలిపారు.

## కాశ్ ఫౌండేషన్

''కాశ్ ఫౌండేషన్''అనే ఎన్జీవోను పటేల్ నడుపుతున్నారు. ఈ ఎన్జీవో అమెరికన్ పిల్లల చదువుల కోసం స్కాలర్‌షిప్‌లను అందించడానికి, విజిల్‌బ్లోయర్‌లకు సహాయం చేస్తుంది. క్యాపిటల్ హిల్ దాడులకు సంబంధించి ఆరోపణలు ఎదుర్కొంటున్న వారికి కూడా ఈ ఎన్జీవో సాయం చేస్తోందని పటేల్ ఓ ఇంటర్వ్యూలో తెలిపారు. 2020 అధ్యక్ష ఎన్నికల ఫలితాలను రద్దు చేయాలని పిలుపునిస్తూ 2021 జనవరి ఆరంభంలో ట్రంప్ మద్దతుదారులు క్యాపిటల్ హిల్‌పై దాడి చేశారు.



## మోదీ అభిమాని

అయోధ్య రామాలయంలో బాల రాముడి ప్రతిష్ఠ కార్యక్రమ సమయంలో అమెరికన్ మీడియా అంతా భారతదేశంలో హిందూ జాతీయవాదం పెరిగిపోతోందంటూ వార్తాకథనాలు రాస్తే కాష్ వాటిని తీవ్రంగా ఖండించారు. గుజరాతీ మూలాలున్న కాష్.. మోదీ అభిమాని. అమెరికా అధ్యక్ష హోదాలో ట్రంప్ మనదేశానికి వచ్చినప్పుడు.. అహ్మదాబాద్‌లో ఆయన ప్రసంగంలో సచిన్, వివేకానందుడు వంటి పేర్లు వచ్చేలా చేయడంలో కీలకపాత్ర పోషించింది కాష్ పటేలే.

## ఎఫ్‌బీఐకు నాయకత్వం వహించడం గౌరవంగా భావిస్తున్నా- కాశ్ పటేల్

నియామకం అనంతరం కాశ్ పటేల్ 'ఎక్స్' వేదికగా స్పందిస్తూ, ఎఫ్‌బీఐకు నాయకత్వం వహించడం గౌరవంగా, బాధ్యతగా భావిస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు పారదర్శకతతో సేవ చేసేందుకు కట్టుబడి ఉన్నామని, అమెరికన్ పౌరుల భద్రతను ఎవరైనా ఛాలెంజ్ చేస్తే సహించేది లేదని స్పష్టం చేశారు. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, అటార్నీ జనరల్ పామ్ బోండీకి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కాశ్ పటేల్ నియామకం కేవలం వ్యక్తిగత విజయమే కాకుండా, అమెరికాలో భారతీయుల ప్రాధాన్యతను మరోసారి చాటింది. ఈ పరిణామం అమెరికా రాజకీయాల్లో కొత్త మార్గాన్ని సూచిస్తుందా లేదా ఎఫ్బీఐ కార్యకలాపాల్లో కొత్త క్రమశిక్షణను తీసుకువస్తుందా అనేది త్వరలోనే స్పష్టమవుతుంది.









## ఇన్చార్జి డిప్యూటీ డిఎంహెచ్ఓ గా డాక్టర్ బుష్ ఆచార్య పత్రి

### జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు

**వరంగల్, మహా:** ఇటీవల పలు దినపత్రికలలో ఇంచార్జి డిప్యూటీ డిఎంహెచ్ఓ గా వీధులు నిర్వహిస్తున్న డాక్టర్ మోహన్ సింగ్ పై కొన్ని ఆరోపణలు రావడం జరిగింది. ఇందుకు స్పందించిన వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివ రావు వెంటనే ప్రక్షాళన చేయడంలో భాగంగా ఇన్చార్జి డిప్యూటీ డిఎంహెచ్ఓ గా వీధులు నిర్వహిస్తున్న డాక్టర్ మోహన్ సింగ్ ను తప్పించి అదే స్థానంలో నల్లబెల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ బుష్ ఆచార్య పత్రికి ఇంచార్జి డిప్యూటీ డిఎంహెచ్ఓ గా బాధ్యతలను అప్పగించారు. అంతేకాకుండా చెన్నారావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిగా పనిచేస్తున్న డాక్టర్ బి సుమన్ టీ బి ప్రోగ్రాం అధికారిగా నియమిస్తూ, దుగ్గొండి ప్రాథమిక వైద్యాధికారి గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ కె రాకేష్ కు నల్లబెల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిగా డ్రాయింగ్ అండ్ డిస్పర్సింగ్ ఆఫీసర్ గా నియమించడం జరిగింది. జిల్లా వైద్య శాఖలో వారి విధుల పట్ల ఉద్యోగులు సమయపాలన పాటించి ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని కోరారు. ముఖ్యంగా వైద్య ఆరోగ్య శాఖ లో పనిచేస్తున్న ఏ ఉద్యోగి కూడా ఎలాంటి ఆరోపణలు రాకుండా బాధ్యతగా మెదలుకోవాలని ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సాంబశివరావు హెచ్చరించారు.


GOVERNMENT OF TELANGANA

Rc.No E1/Spl/2024-25

Office of the District Medical and Health Officer
Warangal District Date : 21.02.2025.

Sub : Estt- TGMHS- Incharge arrangement to the post of Dy DMHO Wardhannapeta and other Programme Officer's in the District – Orders-issued.

Ref : 1. Rc.No Even Dated 18.12.2024 of this office.
2. Adverse News item published in the Telugu News Paper Jordhaar & ANDHRA JYOTHI Dated 17.02.2025 & 21.02.2025

**


In partial modification of the orders issued in the ref 1st cited, the following arrangement to the post of DYDMHO Wardhannapeta and to the post of other Programme Officers in the District as follows.

| Sl.No | Name of the Post / Programme Officer | Name of the Officer Currently Holding the Charge | Name of the Officer now placed as Incharge |
|---|---|---|---|
| 01 | Dy DMHO Wardhannapet & PO- IDSP, NTEP, NVBDCP, NVHCP, NLEP, Blood Bank | Dr G Mohan Singh DNMO O/o DMHO Warangal | Dr Bush Acharya Patri, CAS PHC Nallabelli |
| 02 | PO- TB | | Dr B Suman, CAS/MO PHC Chennaraopet |
| 03 | MO(DDO) PHC Nallabelli | Dr Bush Acharya Patri CAS PHC Nallabelli | Dr K Rakesh, CAS PHC Duggondi |

The above Officers are informed to hand/take over the charge assigned and submit the relevant CTCs with immediate effect and submit compliance report within (2) days.

District Medical and Health Officer
Warangal District.

To
The above individuals
Copy to the Medical Officer PHC Duggondi/Nallabelli/Chennaraopeta
Copy to all Programme Officers in the District.
Copy to the Deputy DMHO Wardhannapeta /Narsampeta
Copy submitted to the Director of Public Health & Family Welfare TG Hyderabad for kind information and ratify the action taken by this office.
Copy submitted to the District Collector Warangal for kind information.
Copy to s.f.



## శివాలయానికి జిల్లా ఎస్పీ



**హుజూర్ నగర్, మహా:** మేళ్ళచెర్వు ఇష్ట కామేశ్వరి సమేత స్వయంభు శంభులింగేశ్వర స్వామి దేవ స్థానమును సూర్యాపేట జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ శుక్రవారం సందర్శించారు. ఆలయ కార్యనిర్వ హణాధికారి గుజ్జుల కొండారెడ్డి రెనివేషన్ కమిటీ ఛైర్మన్ శాగంరెడ్డి శంభిరెడ్డి ఎస్పీని సాదరముగా ఆహ్వానించారు.ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరము స్వామి వారి శేషవస్త్రముతో సత్కరించిగా, అర్చకులు కొంకపాక సాయి శర్మ తీర్థ ప్రసాదములు అందజేసి స్వామి వారి విశిష్టతను వివరించారు. మహాశివరాత్రి పండుగ కరపత్రాలు గోడ పోస్టర్ లను ఆవిష్కరించారు.అనంతరం అక్కడ జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించి జాతర నందు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సూచనలు ఇచ్చారు. ఇట్టి కార్యక్రమములో కోదాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీమతి రజిత రెడ్డి, మేళ్లచెరువు ఎస్సై పరమేష్ ఆలయ రెనివేషన్ కమిటీ సభ్యులు ఓరుగంటి నరసింహారావు, పందిరి నాగిరెడ్డి, కమతం శ్రీనివాసరావు, చిన్నపంగు చిన్నబాబు,దేవ స్థానం సిబ్బంది కె. కొండారెడ్డి, యల్. నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## నర్సిరెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించండి

### టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జంగయ్య

**తొర్రూరు,మహా :** తొర్రూరు పట్టణంలోని టిపిటిఎఫ్ భవన్ లో టిపిటిఎఫ్ మరియు టీఎస్ యుటిఎఫ్ సంఘాల సమన్వయ సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జంగయ్య పాల్గొని మాట్లాడారు. అలుగుబెల్లి నర్సిరెడ్డి ని మరోసారి ఎమ్మెల్సీగా గెలిపించాల్సిందిగా కోరారు. తనను గెలిపించిన ఉపాధ్యాయుల కోసం నిబద్ధతతో నిక్కచ్చిగా పనిచేశారని ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేశారని ఎస్సీటీఈ చైర్మన్ సెక్రటరీ తో మాట్లాడి టెట్ పై క్లారిటీ తీసుకొచ్చి 21500 మంది ఉపాధ్యాయులకు ప్రమోషన్ వచ్చే విధంగా కృషి చేశారని విద్యార్థుల తల్లిదండ్రులకు నాలుగు కోట్ల సీఎం రిలీఫ్ ఫండ్ ఇప్పించారని తన నియోజకవర్గ సిడిపి ఫండ్ రూ 9 కోట్లను కేవలం ప్రభుత్వ పాఠశాలల, కళాశాలల అభివృద్ధి కోసం ఖర్చు చేశారన్నారు. తన జీతం నుండి కూడా కోటి 50 లక్షల రూపాయలను ప్రభుత్వ పాఠశాలలకు వితరణగా ఇచ్చారని తను నిరాడంబర జీవితాన్ని గడుపుతున్నారని ఇలాంటి ఆదర్శ వ్యక్తిని ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా గెలిపించుకోవడం అవసరమని అన్నారు. టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు రమేష్, మండల అధ్యక్షులు జనార్దన్,టీఎస్ యూటీఎఫ్ జిల్లా కోశాధికారి నాగ మల్లయ్య, టిఎస్ యుటిఎఫ్ మండల జనరల్ సెక్రెటరీ రఫీ, టీపిటిఎఫ్ మండల జనరల్ సెక్రెటరీ శ్రీనివాస్, మరియు టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు రాములయ్య, విష్ణుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ ఆర్ ఎస్ లబ్ధిదారులకు బంపర్ ఆఫర్

### మున్సిపల్ కమీషనర్ శాంతికుమార్



**తొర్రూరు మహా:** లే అవుట్ల క్రమబద్ధీకరణ పథకం అమలులో భాగంగా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని మున్సిపల్ కమిషనర్ శాంతికుమార్ అన్నారు. శుక్రవారం మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మున్సిపల్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ నాలుగేళ్లుగా పెండింగ్లో ఉన్న ప్లాట్లకు రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం ప్రభుత్వం కల్పించిందని ఎల్ ఆర్ ఎస్ ఫీజులోనూ 25 శాతం రాయితీ ఇచ్చిందని తెలిపారు. ఎల్ ఆర్ ఎస్ కు సంబంధించి సబ్ రిజిస్టర్ కార్యాలయాల్లో నేరుగా క్రమబద్ధీకరణ ఫీజును చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని మార్చి 31 లోగా రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకున్న వారికి ఎల్ఆర్ఎస్ లో రాయితీ వర్తిస్తుందని తెలిపారు. ప్రభుత్వం కల్పించిన సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనుమతి లేని లేఔట్ లోని ప్లాట్ల రిజిస్ట్రేషన్ లపై గతంలో ప్రభుత్వం నిషేధం వేధించిన విషయం తెలిసిందే దీంతో వాటిని కొనుగోలు చేసిన వారికి నాలుగేళ్లుగా రిజిస్ట్రేషన్ లేకుండా పోయింది వారందరికీ ప్రభుత్వం వెసులుబాటు కల్పిస్తూ ప్లాట్ లకి రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు అవకాశం కల్పించిందన్నారు. ప్లాట్లు రిజిస్టర్ అయి ఇప్పటికే ప్లాట్లు కొనుగోలు చేసి విక్రయ దస్తావేజు కలిగిన వారంతా మార్చి 31 లోగా స్పందిస్తే రుసుములో రాయితీ వర్తిస్తుందని పేర్కొన్నారు. పేద ప్రజలు నాలుగేళ్లుగా ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల పరిష్కారం కోసం ఎదురుచూస్తున్నారని ప్రజా ప్రయోజనాల దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు.

## మాదకద్రవ్యాలతో కలిగే అనర్థాలపై విస్తృత అవగాహన కల్పించాలి

### జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్.. అధికారులతో సమీక్ష



**ములుగు, మహా :** జిల్లాలో మాదకద్రవ్యాల నిషేధాన్ని పగడ్బందీగా అమలుచేయాలని, మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై ప్రతీ వారం అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో మాదకద్రవ్యాల నిషేధం (నార్కోటిక్ డ్రగ్స్)పై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గంజాయి సాగు జరగకుండా వ్యవసాయ శాఖ అధికారులు ప్రత్యేక నిఘా పెట్టాలని సూచించారు. జిల్లాలోని అన్ని జూనియర్, డిగ్రీ కళాశాలలో యాంటీ డ్రగ్ కమిటీలను ఏర్పాటు చేశారా? లేదా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. యాంటీ డ్రగ్ కమిటీల ద్వారా మాదకద్రవ్యాల నిషేధంపై విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. టాస్క్ ఫోర్స్, స్పెషల్ బ్రాంచ్ పోలీసులు డ్రగ్స్ పై క్షేత్రస్థాయిలో నిఘా పెట్టాలని, కేవలం పోలీసు శాఖ మాత్రమే కాకుండా ఆబ్కారీ శాఖ అధికారులు కూడా మాదకద్రవ్యాల నిషేధంపై కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. అదేవిధంగా జిల్లా విద్యాశాఖ అధికారి, జిల్లా ఇంటర్ ఎడ్యుకేషన్ అధికారి నేతృత్వంలోనూ ఉన్నత పాఠశాలలు, జూనియర్ కళాశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. జిల్లా వైద్యశాఖ అధికారులు సైతం ఏఎన్ఎం, ఆశా కార్యకర్తల నెలవారి సమావేశాలలో డ్రగ్స్ నిషేధం గురించి తెలిపి క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, డిసిఆర్బి డీఎస్పీ కిషోర్ కుమార్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

**ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పొరపాట్లకు తావివ్వొద్దు. : కలెక్టర్ దివాకర**

వరంగల్ ఖమ్మం నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు ఈ నెల 27న చేపట్టనున్న నేపథ్యంలో పోలింగ్ ప్రక్రియపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ కోరారు. శుక్రవారం కలెక్టరేట్ లో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల విధుల్లో పాల్గొననున్న పీఓ,ఏపీఓ, సూక్ష్మ పరిశీలకుల శిక్షణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. పీఓలు, ఏపీఓలు శిక్షణ తరగతులను ఆకళింపు చేసుకోవాలని, ఎన్నికల విధులకు సంబంధించిన అన్ని అంశాలపై అవగాహన ఏర్పర్చుకోవాలన్నారు. ప్రధానంగా అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలతో పోలిస్తే, శాసన మండలి ఎన్నికల పోలింగ్ ప్రక్రియ కొంత భిన్నంగా ఉంటుందన్నారు. బ్యాలెట్ పద్ధతిన జరిగే ఎమ్మెల్సీ పోలింగ్ ప్రక్రియలో ఓటింగ్ నిర్వహణకు ఎక్కువ వ్యవధి పట్టే అవకాశాలు ఉన్నాయని, ఓపికగా, సంయమనంతో వ్యవరిస్తూ సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలని హితవు పలికారు. 27న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు పోలింగ్ సమయం ఉంటుందని, గడువు లోపు పోలింగ్ కేంద్రం పరిధిలో క్యూ లైన్ లో ఉన్న వారికి టోకెన్ నెంబర్లు అందించి ఓటింగ్ జరిపించాలన్నారు. ప్రిసైడింగ్ అధికారులు తమ బృందంతో డిస్ట్రిబ్యూషన్ సెంటర్లకు చేరుకోవాలని సూచించారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటిస్తూ ఎంతో బాధ్యతాయుతంగా, జాగ్రత్తగా పోలింగ్ ప్రక్రియను జరిపించాలన్నారు. ఎలాంటి సందేహాలు ఉన్నా శిక్షణ తరగతుల్లో మాస్టర్ ట్రైనర్లను అడిగి నివృత్తి చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాస్టర్ హమీద్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా క్షుణ్ణంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏఓ రాజ్ కుమార్, తహసిల్దార్ విజయ భాస్కర్, పర్యవేక్షకులు సలీమ్, శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రవేశ పరీక్ష నిర్వహణకు ఏర్పాట్లు

### విద్యార్థులందరు సకాలంలో పరీక్షకు హాజరు కావాలి



**హుజూర్ నగర్,మహా :** మఠంపల్లి సాంఘిక సంక్షేమ పాఠశాలలో 20252026 విద్యా సంవత్సరానికి 5వ తరగతి నుండి 9వ తరగతి వరకు ప్రవేశానికై ఈనెల. 23న స్థానిక గురుకుల పాఠశాల లో ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ చింత. విజయలక్ష్మి తెలిపారు.519 మంది విద్యార్థులు పరీక్షా కేంద్రానికి కేటాయించినట్లు ఆమె పేర్కొన్నారు.ఉదయం11 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ప్రవేశ పరీక్ష జరుగుతుందని గంట ముందుగా విద్యార్థులను పరీక్షా కేంద్రాలోనికి అనుమతిస్తామన్నారు. విద్యార్థులు బాల్ పాయింట్ పెన్ను, హాల్ టికెట్, పరిక్ష పాడ్ లను తప్పనిసంగా తీసుకొని పరీక్షకు హాజరుకావాలని ఓ. ఎమ్. ఆర్ పద్దతిలో ప్రవేశ పరిక్ష ఉంటుందన్నారు. పరీక్ష కేంద్రంలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరిక్షలు రాసేందుకు డెస్క్ బెంచీలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

## సిపిఐ శతాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయండి

### రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్ళపల్లి శ్రీనివాస్ రావు



**వరంగల్, మహా:** సిపిఐ శతాబ్ది ఉత్సవాలు ఈ నెల 25న నిర్వహించేందుకు వరంగల్ నగరంలోని అబ్బూస్ ఫంక్షన్ హాల్ ను రాష్ట్ర జిల్లా నాయకులతో కలిసి రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్ళపల్లి శ్రీనివాసరావు పరిశీలించారు. ఈ సందర్భంగా సిపిఐ వరంగల్ జిల్లాలో జరిగే శతాబ్ది ఉత్సవాలకు ముఖ్య అతిథులుగా సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె నారాయణ హాజరవుతారు. అనంతరం తక్కలపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ వందేళ్ళ ఘనమైన చరిత్ర కలిగిన సిపిఐ పార్టీ శతాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి మేకల రవి, రాష్ట్ర సమితి సభ్యులు పంజల రమేష్, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శులు షేక్ భాషుమియా, పనాస ప్రసాద్, జిల్లా కార్యవర్గ సభ్యులు గన్నారపు రమేష్, బుస్స రవిందర్, సంఘి ఎలేందర్, తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ డివిజన్ కు భారీగా నిధులు

- "రూ.1.95 కోట్లతో నాలాకు రిటర్నింగ్ వాల్ ఏర్పాటు"
- కాలనీల వాసులకు ప్రొసీడింగ్స్ అందచేసిన మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి,



**ఉప్పల్, మహా:** ఉప్పల్ డివిజన్ కు మరో సారి భారీగా నిధులను రాబట్టినట్టుగా కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.జీహెచ్ఎంసీ లోనే ఉప్పల్ డివిజన్ ను ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్టుగా చెప్పారు.ఉప్పల్ డివిజన్ లోని శేషసాయి నగర్, మల్లిఖార్జున నగర్ కాలనీల గుండా నల్ల చెరువుకు వెళ్లె నాలాకు రిటర్నింగ్ వాల్ లేకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. దీంతో ఇక్కడి కాలనీలకు నాలా రిటర్నింగ్ వాల్ నిర్మాణం కోసం రూ.1.95 కోట్ల నిధులను మంజూరు చేయించి శుక్రవారం రెండు కాలనీల అసోసియేషన్ ప్రతినిధులకు నిధుల మంజూరు పత్రాలను రజితాపరమేశ్వర్ రెడ్డి అంద చేశారు.డివిజన్ లోని శేషసాయి నగర్ ,మల్లికార్జున్ నగర్ కాలనీలలో సీసీ రోడ్లలకు రూ.1.55 కోట్ల నిధులు మంజూరు చేయించి ఈ పత్రాలను రజితాపరమేశ్వర్ రెడ్డి మల్లికార్జున్ నగర్ ,శేషసాయి నగర్ కాలనీవాసులకు అంద చేశారు.కార్యక్రమంలో నర్సయ్య,సత్తి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి,బీమా నాయక్ అంబటి ప్రభాకర్ ,సురేష్ ,ఆనంద్ ప్రభు సల్ల ప్రభాకర్ రెడ్డి , గాలయ్య , ఓబుల్ రెడ్డి ,గోపి నాయక్ ,నాగేశ్వర్ రావు ,దీపక్ ,శ్రీనివాస్ ,విజయ్ పాల్గొన్నారు.

## "తెలుగుతో అపార ఉపాధి అవకాశాలు"



**ఉప్పల్, మహా:** ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఉప్పల్ లో తెలుగు విభాగం అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. కుమారి గాత్రిని మాతృభాష గొప్పదనంపై గీతాన్ని ఆలపించడంతో సభారంభం జరిగింది. ప్రిన్సిపాల్, డాక్టర్ కె విజయ్ కుమార్ సభాధ్యక్షత వహించగా, తెలుగు సహాయాచార్యులు, జల్దా విశ్వనాథ్ కుమార్ సమన్వయం చేశారు. ప్రిన్సిపాల్ డా.కె.విజయ్ కుమార్ మాట్లాడుతూ భాషా వైవిధ్య పరిరక్షణ మనందరి బాధ్యత అన్నారు. హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం నుండి తెలుగు సహా ఆచార్యులు డాక్టర్ పి విజయ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. "మాతృభాషతో ఉపాధి అవకాశాలు" అనే అంశంపై ఆయన ప్రసంగించారు. బోధన, పత్రికలు, ప్రసార రంగం, సృజన రంగం, అనువాదం, ప్రచారం, ప్రజా సంబంధాలు, ప్రభుత్వపాలన, వ్యాపార, దౌత్య, పర్యాటక రంగాలలో భాషా నైపుణ్యాలు గల వారికి విస్తృత ఉపాధి అవకాశాలు కలవని పేర్కొన్నారు. నివేదికా రచన, వ్యాసరచన, లేఖా రచన, గీత,కవిత్వ రచన, అంతర్జాల బ్లాగుల రచన చేయగలవారికి అనేక అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. తెలుగు సహాయాచార్యులు జల్దా విశ్వనాథ్ కుమార్ మాట్లాడుతూ భాష మన వ్యక్తిత్వానికి చిరునామా అనీ, భాష మన సాంస్కృతిక వాహిక అనీ బహుభాషల అధ్యయనంతోనే భవిష్యత్తు అన్నారు. ఆంగ్ల సహా ఆచార్యులు డా.జి.తిరుపతయ్య మాట్లాడుతూ భాష మన అస్తిత్వ ప్రతీక అనీ, భాష కోసం జరిపిన ఆత్మగౌరవ పోరాటాలను చరిత్ర మరవదన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా.ఎ.రవిప్రసాద్, డా. సిహెచ్ సత్యనారాయణ, డా.ఎన్ రాజశ్రీ, డా.ఎస్ యమున, డా.వి. చంద్రకళ, మమత తదితరులు హాజరవ్వగా, తెలుగు అధ్యాపకులు పి.ధనలక్ష్మి వందన సమర్పణ చేశారు.

## నేడు ఖానాపూర్ కు ఎమ్మెల్యే రంగారెడ్డి

**ఇబ్రహీంపట్నం, మహా:** మున్సిపాలిటీ పరిధి లోని ఖానాపూర్ కు రానున్న ఎమ్మెల్యే రంగారెడ్డి. ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ పరిధిలోని పదో వార్డు ఖానాపూర్ లో ఏర్పాటుచేసిన బస్తీ దావఖానను నేడు స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ప్రారంభించనున్నట్లు ఏఎంసీ డైరెక్టర్, మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దొంతరమోని రాజు తెలిపారు. ప్రజల ఆరోగ్య రీత్యా ప్రజలకు వైద్యం అందుబాటులో ఉండాలనే ఉద్దేశ్యంతో బస్తీ దవఖాన ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. బస్తీ దావఖానను ప్రజలు వినియోగించుకోవాలని తెలిపారు.





## రైతులు మేలైన యాజమాన్య పద్ధతులు పాటించాలి

### జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ శాఖ అధికారి మరియన్న

**మహబూబాబాద్, మహా :** రైతులు మేలైన యాజమాన్య పద్ధతులు పాటించి అధిక దిగుబడి పొందాలని జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ శాఖ అధికారి జినుగు మరియన్న తెలిపారు. శుక్రవారం మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలంలో సాగులో ఉన్న మామిడి, ఆయిల్ పామ్ తోటలను సందర్శించి మేలైన యాజమాన్య పద్ధతులు గురించి వివరించారు. ప్రస్తుతం రాబోయే వేసవి కాలంలో మామిడి తోటలలో, ఆయిల్ పామ్ తోటల్లో తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలు... వేసవి కూరగాయలు సాగు మరియు మామిడి తోటల్లో సస్యరక్షణ చర్యలు తెలియజేశారు.కార్యక్రమంలో బిందు సేద్య అధికారులు కిషోర్, ప్రసాద్, అశోక్, రైతులు పాల్గొన్నారు.



## ఆలయ వార్షికోత్సవంలో పాల్గొన్న కంది శ్రీనివాస రెడ్డి

**ఆదిలాబాద్ మహా :** పట్టణంలోని కైలాష్ నగర్ లో గల దక్షిణముఖ హనుమాన్ మందిరంలో ఆలయ 38వ వార్షికోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ అసెంబ్లీ ఇంచార్జ్ కంది శ్రీనివాస రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో నాయకులు లోక ప్రవీణ్ రెడ్డి ,మాజీ కౌన్సిలర్ అర్చనా రామ్ కుమార్ , మునిగెల విఠల్, రాంరెడ్డి కాలనీ వాసులు, భక్తులు, దక్షిణముఖి హనుమాన్ ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## బాధలో బాసటగా కంది శ్రీనివాస రెడ్డి పరామర్శ



**ఆదిలాబాద్ మహా :** జైనథ్ మండలంలోని లేఖర్వాడ గ్రామానికి చెందిన గ్రామ సీనియర్ కాంగ్రెస్ నాయకులు తల్లెల రాకేష్ శుక్రవారం ఉదయం అనారోగ్య కారణాలవల్ల స్వర్గస్తులయ్యారు. ఈ విషయం తెలుసుకున్న ఆదిలాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కంది శ్రీనివాస రెడ్డి స్వగ్రామానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. రాకేష్ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఆయన వెంట నాయకులు లోక ప్రవీణ్ రెడ్డి , మునిగెల విఠల్, రాంరెడ్డి, గ్రామస్తులు తదితరులున్నారు.

## గురుకుల పాఠశాల ఆకస్మిక తనిఖీ



**తొర్రూరు,మహా :** మండలంలోని నామాలపాడు లో ఉన్న ఏకలవ్య (ఈఎంఆర్ఎస్) పాఠశాలను శుక్రవారం జిల్లా అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో ఆకస్మికంగా తనిఖీ చేశారు. వసతి గృహంలోని తరగతి గదులను, డైనింగ్ హాల్ను, కిచెన్ రూమ్,స్టడీ రూమ్, పరిసరాలను పరిశీలించారు.పిల్లలకు నాణ్యమైన భోజనాలు అందించాలని, షెడ్యూలు ప్రకారము వారికి వైద్య పరీక్షలు నిర్వహించాలని, మంచి ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యా బోధనలు అందించాలన్నారు. వసతి గృహంలో అందుతున్న సౌకర్యాలపై విద్యార్థిని, విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు, పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలు చేరుకోవాలని సూచించారు. ఉపాధ్యాయులను విద్యార్థుల యొక్క హాజరు వివరాలు అడిగి తెలుసుకున్నారు,



# "నేర రహిత సమాజమే మన ధ్యేయం"




- మహిళా సంరక్షణ కోసం చర్యలు తీసుకోవాలి
- గంజాయి రవాణాపై నిఘా పెట్టాలి
- ఎస్పీ సుధీర్ రాంనాథ్

**మహబుబాబాద్, మహా :** నేర రహిత సమాజమే మన ధ్యేయమని,నేర శాతం తగ్గించేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ స్పష్టం చేశారు. మహబూబాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ కాన్ఫరెన్స్ హాల్ లో శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో సంబంధిత పోలీస్ స్టేషన్ల వారీగా నేర నియంత్రణ, కేసుల విచారణ తీరు, శాంతి భద్రతల పరిరక్షణకు తీసుకుంటున్న ప్రత్యేక చర్యల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. క్షేత్రస్థాయిలో వారికి ఎదురవుతున్న సమస్యలను కూలంకుషంగా తెలుసుకుని వాటి పరిష్కారానికి పలు సూచనలు ఇచ్చారు. డిఎస్పీలు తప్పకుండా తమ పరిధిలో ఉన్న స్టేషన్లను సందర్శించి, వారి పనితీరు సమీక్షించాలని , తమ స్థానిక పరిస్థితులకు అనుగుణంగా ప్రత్యేక ప్రణాళికలు రూపొందించుకుని వాటి ప్రకారం నేర నియంత్రణకు కృషి చేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఇరవై నాలుగు గంటల పెట్రోలింగ్ గస్తీ ఉండాలన్నారు. రోజువారీ పెట్రోలింగ్ ను మరింత సమర్ధవంతంగా నిర్వహించాలని, వీలైనంత తక్కువ సమయంలో బాధితుల వద్దకు చేరుకోవాలని సూచించారు. నేరస్తులను పట్టుకోవటంలో, నేరపరిశోధనలో, సాంకేతిక ఆధారాలను మరియు సీసీటీవీ కెమెరాలను ఉపయోగించుకోవాలని అధికారులకు సూచించారు. అంతర్రాష్ట్ర దొంగల ముఠాలను వెంటాడి పట్టుకోవాలని, పాత నేరస్తుల కదలికల మీద నిఘా వేసి ఉంచాలని, వారు మళ్ళీ నేరాలకు పాల్పడకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పోలీసులు తమ విధి నిర్వహణలో పారదర్శకంగా, నిజాయితీగా, జవాబుదారీతనంతో ఉండాలని పేర్కొన్నారు. ప్రజా సమస్యలు తెలుసుకోవటానికి ప్రజలతో మమేకమై పని చేయాలని విజిబుల్ పోలీసింగ్ కు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని, ఫుట్ పెట్రోలింగ్ ను మరింత ముమ్మరంగా చేయాలని సూచించారు. నూతన నేర న్యాయ చట్టాల గురించి అధికారులు, సిబ్బంది సంపూర్ణ పరిజ్ఞానం కలిగి ఉండాలని, చట్టపరిధిలోనే పని చేయాలని, దర్యాప్తు నిబంధనలకు అనుగుణంగా నేర పరిశోధన జరగాలని, గరిష్ట శిక్షా రేటు సాధించేలా కృషి చేయాలని సూచించారు.మహిళా సంరక్షణ కోసం కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, షీటీమ్స్ బృందాలను మరింత బలోపేతం చేయాలని పేర్కొన్నారు. గంజాయి సరఫరా మరియు వినియోగం మీద ఉక్కుపాదం మోపాలని, యువత మత్తు పదార్థాల బారిన పడకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. డిజిటల్ యుగంలో పెరుగుతున్న సైబర్ నేరాలను అరికట్టేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, ప్రజలలో సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించేలా పలు కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరచిన పోలీస్ సిబ్బందికి ప్రోత్సాహకాలు అందించారు.

# దుబ్బ శ్రీనివాస్ పై కేసు నమోదు

**వరంగల్, మహా:** వరంగల్ నగరంలోని దేశాయి పేట్ శివారులో గల ఎం.హెచ్ నగర్ లోని ప్రభుత్వ భూములలో, వరంగల్ కాశిబుగ్గ వివేకానంద కాలనీకి చెందిన గతంలో సిపిఐ ప్రస్తుత బిఆర్ఎస్ నాయకులు దుబ్బ శ్రీనివాస్ అనే వ్యక్తి పై ఇళ్ల స్థలాలు ఇప్పించి వాటికి రిజిస్ట్రేషన్లు కూడా చేయిస్తానని కొంతమంది పేద ప్రజలను మోసం చేశాడని బాధితుల ఫిర్యాదుల మేరకు వరంగల్ ఇంతే జార్గంజ్ పోలీస్ ఠాణాలో పోలీసులు కేసులు నమోదు చేశారు. సిపిఐ పార్టీ పేరుతో గుడిసెలు వేసి వాటిని తన ఆధీనంలోకి తీసుకొని, అమాయకులైన నిరుపేదలకు వాటిని రిజిస్ట్రేషన్ చేయిస్తానని నమ్మించి వారి వద్ద నుండి డబ్బులు తీసుకుంటూ, ఒకటే ఫ్లాట్ ని ఇద్దరు లేదా ముగ్గురికి అమ్ముతూ అడిగిన వారినీ ఇంకా అదనంగా ఎక్కువ మొత్తంలో డబ్బులు ఇస్తేనే వారికి ఫ్లాట్ ను అప్పగిస్తానని, అలా కాకుండా అతడు డబ్బులు తీసుకున్న విషయం ఎవరికైనా చెప్పితే చెప్పిన వారిని చంపుతానంటూ బెదిరింపులకు గురి చేస్తూ ఉన్నాడని గురువారం అనగా తేదీ: 20.02.2025 న బాధితులు వచ్చి దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసిన ఇంతేజార్గంజ్ పోలీసులు శుక్రవారం 21.02.2025 తేదీన సదరు దుబ్బ శ్రీనివాసుని ఆధీనంలోకి తీసుకోనీ విచారణ చేపట్టడం జరిగిందని ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎంఎ షుకూర్ పోలీసులు తెలిపారు.


# రైతులకు న్యాయం జరిగే వరకు పోరాడుతాం

## సిపిఎం జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య



**అబ్దుల్లాపూర్ మెట్, మహా:** అనాజ్ పూర్ సీలింగ్ భూముల రైతులకు న్యాయం జరిగే వరకు వారి వెంటే ఉంటూ పోరాడుతామని సిపిఎం పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య అన్నారు. అనాజ్ పూర్ సర్వేనెంబర్ 281,లో 125 మందికి, ఆన్ లైన్ చేసి పట్టా పాస్ బుక్ ఇవ్వాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రైతులతో గ్రామపంచాయతీ ముందు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిపిఎం పార్టీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పగడాల యాదయ్య ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ... అనాజ్ పూర్ గ్రామ రెవెన్యూ సర్వేనెంబర్ 281, 275, 276, 278లో 125 ఎకరాలు ఎకరం చొప్పున 125 మందికి, 1991లో మరి ఆంధ్రప్రదేశ్ గా ఉన్నప్పుడు పట్టా సర్టిఫికెట్లు ఇచ్చి ఆన్ లైన్ చేసి పాసు బుక్కులు ఇచ్చారు. ఆ తర్వాత తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక కెసిఆర్ ప్రభుత్వ హయాంలో దారిద్రమైన ధరణి తీసుకొచ్చి ఆన్ లైన్ రైతుల పేర్లు తొలగించారన్నారు. అదేవిధంగా వారి పాసు బుక్కులను రద్దు చేయడం దుర్మార్గమైన చర్య అన్నారు. అప్పటి నుంచి ఇప్పటివరకు ప్రజా ప్రతినిధుల, అధికారుల చుట్టూ తిరిగిన రైతులకు న్యాయం జరగలేదన్నారు. ప్రక్కన ఫిలిం సిటీ, సంఘీ టెంపుల్ లాంటి భారీ పరిశ్రమలు ఉండడం వల్ల ఈ ప్రాంతంలో భూములకు విపరీతమైన పెరగడంతో వల్ల ఈ భూమి మీద అధికారులు, ప్రజా ప్రతినిధుల కన్ను పడడంతో మీదీ ఏమైనా ఈ భూములను రైతులకు దక్కకుండా చేయాలని చూస్తున్నారు. రైతుల నుంచి లాగుకోవాలని ప్రయత్నంలో భాగంగా పాసు బుక్కులు ఇవ్వడం లేదన్నారు. అనాజ్ పూర్ రైతులకు, పాసుబుక్కులు ఇచ్చేంతవరకు ఎర్రజెండా ఆధ్వర్యంలో రైతుల పక్షాన పోరాడుతూనే ఉంటామన్నారు. మండల కార్యదర్శి ఏర్పుల నరసింహ మాట్లాడుతూ... మండలంలో ఎక్కడ భూసమస్యలు ఉంటే అక్కడ సిపిఎం పార్టీ ఉంటుందని, ఈ రైతులకు న్యాయం చేయకపోతే రాబోయే స్థానిక ఎన్నికల్లో అనాజ్ పూర్ గ్రామమే కాదు మండల వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీని గెలవకుండా అడ్డుకుంటామని అన్నారు. కావున స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి స్పందించి, రైతులకు పాస్ బుక్కులు ఇప్పించాలని, కోరారు. స్థానిక ప్రజా ప్రతినిధులు ఎమ్మెల్యే , ఎంపీలు స్పందించకపోతే ఆందోళన పోరాటాలు ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, బోడ సామిల్, జంగయ్య, వెంకటేష్ రాములు, గుండె శివ, ఆ లేటి ఆటం, ముత్యాలు, బాలరాజ్, బిక్షపతి, మహేందర్, మహేష్, రవి ,కృష్ణ, శ్రీనివాస్, రాములు, మల్లేష్, జంగయ్య యాదయ్య బాధిత రైతులు తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి జలాలకు ఎమ్మెల్యే పూజలు



**మోత్కూర్, మహా:** యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మున్సిపల్ పరిధిలోని సదర్శాపురం గ్రామంలో బిక్కేరు వాగులోకి యాసంగి పంటకు గోదావరి జలాలను విడుదల చేశారు. జలాలు వచ్చిన సందర్భంగా తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సమ్మెలు పూజలు నిర్వహించారు. రైతులు యాసంగి పంటలు పండించి సుఖ సంతోషాలతో ఉండాలని పంటలను బాగా పండించాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఖోఖో వరల్డ్ కప్-2025 సాధించిన భారత్

- జట్టుసభ్యుల్లో ఆదిలాబాద్ తపాల ఉద్యోగి
- ఆంధ్రప్రదేశ్ కు చెందిన శివారెడ్డి
- వరల్డ్ కప్ లో బెస్ట్ అటాకర్ గా గుర్తింపు
- ఖోఖో ఆటగాళ్లకు తగిన ప్రోత్సాహం కావాలంటున్న ఆటగాడు





**ఆదిలాబాద్, మహా :** ఖోఖో2025 వరల్డ్ కప్ సాధించిన భారత జట్టులో ఆదిలాబాద్ తపాల ప్రధాన కార్యాలయంలో తపాల సహాయకుడిగా పని చేస్తున్నశివారెడ్డి ప్రాతినిధ్యం వహించారు.. మొత్తం 21 దేశాలు పాల్గొన్న పోటీలలో భారత్ సత్తా చాటింది..నేపాల్ తో జరిగిన ఫైనల్లో అద్భుతంగా ఆడి ట్రోఫీ గెలుచుకుంది. ఈ టోర్నీలో శివారెడ్డి బెస్ట్ అటాకర్ గా అవార్డ్ కూడా అందుకున్నారు. ఇప్పటివరకు ఒక వరల్డ్ కప్ 34 జాతీయ మ్యాచులాడిన అతను ఖోఖోను ఒలింపిక్స్ లో ప్రవేశ పెడితే భారత్ తరపున ఆడాలని ఉందంటున్నాడు. ఖోఖో ఇంటర్నేషనల్ ప్లేయర్ పోతిరెడ్డి శివారెడ్డి తో మహా ప్రత్యేక ఇంటర్వ్యూ

**మీ ఖోఖో ప్రస్థానం ఎలా మొదలైంది.?**

మాది ప్రకాశం జిల్లా ఈదర గ్రామం.నాకు చిన్నప్పటినుండి ఖోఖో అంటే ఇష్టం. ఎందుకంటే మా ఊరిలో ఖోఖో ఎక్కువగా ఆడేవారు. అంతేకాదు మా పీఈటీ సర్ కాశీ విశ్వనాథరెడ్డి అంతర్జాతీయ ఖోఖో క్రీడాకారుడు కావడంతో నాతోపాటు ఎందరో మంది క్రీడాకారులను తీర్చిదిద్దారు.19ఏళ్లుగా ఖోఖో ఆడుతున్నాను.

**కుటుంబ నేపథ్యం,కుటుంబ సభ్యుల సహకారం ఎలా ఉండేది.?**

మా అమ్మ కోటేశ్వరమ్మ గృహిణి ,నాన్న గురువారెడ్డి పోలియో వ్యాధితో కాలు పడిపోయింది. మాది వ్యవసాయ కుటుంబం . తమ్ముడు పరమేశ్వర్ రెడ్డి గ్రామ సర్వేయర్ గా పని చేస్తున్నాడు. ఖోఖో పట్ల నా ఇష్టాన్ని గమనించి తల్లిదండ్రులతో పాటు సోదరుడు ప్రోత్సహించారు. నా ఆటతీరును గుర్తించి 2009లో మా వ్యాయామ ఉపాధ్యాయుడు కాశీ విశ్వనాథరెడ్డి బాపట్ల జిల్లా పుంగలూరు ఎస్.ఆర్ ఖోఖో అకాడమీలో చేర్పించారు. అక్కడ శిక్షకుడు సీతారామరెడ్డి సారధ్యంలో ఆటలో మెళకువలు నేర్చుకున్నాను. అక్కడ శిక్షణ అనంతరం పలు రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ పోటీలలో పాల్గొన్నాను.

**ఇప్పటి వరకు ఖోఖో లో ఏమేమి సాధించారు.?**

2018లో సీనియర్ స్టేట్ మెంట్ ట్రోఫీ విజయంతో ప్రస్థానం మొదలైంది. ఇప్పటి వరకు 34 జాతీయ, 1 అంతర్జాతీయ పోటీలలో పాల్గొన్నాను. పోటీలలో పలు ట్రోఫీలతో పాటు 3 బంగారు, 4 వెండి, 8 కాంస్య పతకాలు గెలుచుకున్నాను. డిగ్రీ వరకు చదువుకున్న నేను 2022 లో స్పోర్ట్స్ కోటాలో తపాల శాఖ లో ఉద్యోగం పొందారు. ఫస్ట్ అప్పాయింట్ మెంట్ ఆదిలాబాద్ ప్రధాన తపాల కార్యాలయంలో తపాలా సహాయకుడిగా విధుల్లో చేరాను.

**ఇతరుల ప్రోత్సాహం ఎంతవరకుంది.?**

నేను ఇంతలా ఎదగడానికి మా ఆంధ్రప్రదేశ్ ఖోఖో అసోషియేషన్ సెక్రటరీ సీతారామరెడ్డి, అధ్యక్షులు టీయస్ ఆర్ కె ప్రసాద్ అలాగే తెలంగా ఖోఖో అసోషియేషన్ సెక్రటరీ కృష్ణమూర్తి అధ్యక్షులు జంగా రామిరెడ్డి ల కృషి తోడ్పాటు ఎంతో ఉంది.

**మరి ఇక్కడ ప్రాక్టీస్ ఎలా సాగుతోంది.?**

ఇక్కడ నా రూమ్మేట్ అంతర్జాతీయ ఖోఖో క్రీడాకారుడు కోచ్ అయిన రంజిత్ తో కలిసి ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ కళాశాల మైదానంలో ప్రతీ రోజు ప్రాక్టీస్ చేస్తున్నాను. ఇక్కడి పిల్లల్లో కూడా చాలా మందిలో ప్రతిభ ఉంది . తగిన ప్రోత్సాహం ఉంటే వారు కూడా రాణించే అవకాశముంది.

**దేశానికి ప్రాతినిధ్యం వహించే అవకాశం ఎలా వచ్చింది.?**

నేను అప్పటికే రాష్ట్రస్థాయిలో అటాకర్ ఛేజర్ గా మంచి గుర్తింపు తెచ్చుకున్నాను.రీసెంట్ గా జరిగిన వరల్డ్ కప్ కోసం రాష్ట్ర స్థాయిలో రాణించిన వివిధ రాష్ట్రాలకు చెందిన 60 మంది పురుషులు మహిళలను ప్రాబబుల్స్ గా ఎంపిక చేసి 2024 డిసెంబర్ లో శిక్షణా శిబిరంలో ఆటలో తర్ఫీదు నిచ్చారు. శిక్షణ సమయంలో మంచి ఆటతీరుతో ఆకట్టుకున్ననేను అలా జాతీయ జట్టులో స్థానం సంపాదించాను.రెండు తెలుగు రాష్ట్రాలనుండి నేను ఒక్కడినే భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించాను.తొలి సెలక్షన్ లో వరల్డ్ కప్ గెలవడం చాలా సంతోషాన్నించింది.

**వరల్డ్ కప్ గెలిచిన జట్టులో సభ్యునిగా గుర్తింపు వచ్చిందా..?**

ప్రధాని మోదీతో అప్పాయింట్ మెంట్ ఉంటుందన్నారు. కాని వీలు పడలేదు. త్వరలో ఆంధ్రప్రదేశ్ సీయం చంద్రబాబు తో అప్పాయింట్మెంట్ ఉండే అవకాశముంది. జట్టులో నాతో పాటు ఆడిన మహారాష్ట్ర ఆటగాళ్లకు అక్కడి ప్రభుత్వం నగదు నజరానాతో పాటు గ్రూప్ 1 పోస్టింగ్ కు హామీ ఇచ్చింది. ఇప్పటివరకు ఇక్కడ ఏమీ అందుకోలేదు.

**ఖోఖో కి క్రేజ్ ఉందా.?**

గతంతో పోలిస్తే ఇప్పుడిప్పుడే కబడ్డీ, ఖోఖో క్రీడల పట్ల ఆదరణ పెరుగుతోంది. అంతర్జాతీయ స్థాయిలో రాణించిన క్రీడాకారులకు ప్రభుత్వాలు తగిన విధంగా ప్రోత్సాహం ఇస్తే ఇంకా అద్భుతంగా ఆడే అవకాశముంటుంటుంది. మరెంతో మంది వెలుగులోకి వస్తారు.

**ఒక అంతర్జాతీయ క్రీడాకారుడిగా ఆటగాళ్లకు ఎలాంటి సందేశమిస్తారు.**

క్రీడలు కేవలం మానసికోల్లాసం కోసం మాత్రమే కాదు.ఏకాగ్రత పట్టుదలగా శ్రమిస్తే క్రీడల వల్ల ఉజ్వల భవిష్యత్తు ఉంటుంది. స్పోర్ట్స్ కోటాలో ప్రత్యేక రిజర్వేషన్ కేటాయించారు. చిన్ననాటి నుంచే పిల్లలను తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రోత్సహిస్తే రాణించే అవకాశం ఉంటుంది.శిక్షణతో పాటు గ్రౌండ్ లో దిగితేనే ఆటగాళ్లలో ఉన్నా సత్తా బయట పడుతుంది.తగిన పోటీలు నిర్వహించాలి. అప్పుడే వారిలో దాగి ఉన్న టాలెంట్ బయటికోస్తుంది.

**మీ అల్టిమేట్ గోల్ ఏంటి.?**

ఖోఖోను ఒలిపింక్స్ లో చేర్చాలన్న ప్రతిపాదనలు నడుస్తున్నాయి.బహుషా 2036 లో ఇది సాధ్యపడవచ్చు. ఇందుకోసం కృషి జరుగుతోంది. ఒక వేళ అది సాధ్యమైతే ఒలింపిక్స్ క్రీడల్లో భారత దేశం తరపున ఆడాలన్నది నా గోల్.

## ఉమ్మడి వరంగల్ జిల్లాలలో రోడ్లపై

# నెత్తుటి దారాలు

## యువ వైద్యుడి పై హత్య యత్నం



**వరంగల్, మహా:** ఉమ్మడి వరంగల్ జిల్లాలలో మనుషుల నెత్తుటి దారాలతో రోడ్లు తడుస్తున్నాయి. భూపాలపల్లి జిల్లాలోని మేడిగడ్డ బ్యారేజీ విషయంలో కోర్టులో ప్రైవేటు కేసు వేసిన రాజ లింగమూర్తిని కొందరు దుండగులు కిరాతకంగా హతమార్చిన ఘటన.. అలాగే వరంగల్ పోచమ్మ మైదాన్ నడిబొడ్డున భర్త అతి కిరాతకంగా భార్యతో పాటు అత్తమామలపై అల్లుడు విచక్షణారహితంగా కత్తితో దాడి చేసిన ఘటన మరువక ముందే వరంగల్ నగరంలో మరో ఘటన చోటు చేసుకుంది, ఎప్పుడు ఏమి జరుగుతుందోనని, వరంగల్ నగర ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. తాజాగా వరంగల్ నగరం నడిరోడ్డు పై ఓ యువ వైద్యుడి పై హత్య యత్నం జరిగింది. వరంగల్ బట్టుపల్లి రహదారి పై గురువారం రాత్రి 10:30 గంటల సమయంలో ఈ ఘటన చోటు చేసుకుంది. కారులో వెళ్తున్న వైద్యుడు సుమంత్ రెడ్డిపై కారును ఆపి అత్యంత దారుణంగా ఇనుపరాడ్లతో దాడి చేశారు. ఆయన వెళుతున్న కారును అడ్డగించి బయటకు లాగి దుండగులు రాడ్లతో దాడికి దిగారు. రక్తపు మడుగులో కొన ఊపిరితో ఉన్న డాక్టర్ సుమంత్ రెడ్డిని, స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు ఆసుపత్రికి తరలించారు. దాడికి పాల్పడిన వారు ఎవరు?ఎందుకు దాడి చేశారు అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేపట్టారు.




# కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు

- కంది శ్రీనివాస రెడ్డి నేతృత్వంలో పార్టీ బలోపేతం
- ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యం



**ఆదిలాబాద్ మహా :** ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి నేతృత్వంలో పార్టీలోకి చేరికలు ఊపందుకుంటున్నాయి.ఆయన క్యాంపు కార్యాలయం ప్రజా సేవాభవన్ లో జరిగిన చేరికల కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి కరీంనగర్ గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్,మాజీ కేంద్ర మంత్రి వేణుగోపాల చారి ,బోథ్ అసెంబ్లీ ఇంచార్జి ఆడె గజేందర్ లు హాజరయ్యారు ఐఎన్టియూసి జిల్లా అధ్యక్షులు కొండూరి రవి నాయకులు సోప్ప వార్ అజయ్ ఆధ్వర్యంలో ఆదిలాబాద్ కు చెందిన గ్రాడ్యుయేట్లతో పాటు ఆదిలాబాద్ రూరల్ మండలం సాంగ్వి నుండి ఆత్రం నగేష్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ బీజేపీ నుండి పెద్ద సంఖ్యలో గ్రామస్తులు కాంగ్రెస్పార్టీ లో చేరారు. వారందరికి కంది శ్రీనివాస రెడ్డితో పాటు అతిథులు కండువాలు కప్పి పార్టీలోకి స్వాగతించారు . టీపీసీసీ కార్యదర్శి కరీంనగర్ గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఇలాంటి ప్రభుత్వాన్ని ఆదరించాలన్నారు.గత బీఆర్ ఎస్ ప్రభుత్వం అన్ని రంగాలను విస్మరించందన్నారు.రైతులకు అన్యాయం చేసిందన్నారు.సన్నాలకు మద్దతు ధర బోనస్ ఇస్తామని మోసం చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద ఎత్తున ఉద్యోగాలు ఇచ్చిందన్నారు.ఈ ఎమ్మెల్సీ ఎన్నిక ప్రీ ఫైనల్ ఎక్జామ్ లాంటిదన్నారు.తప్పక గెలవాలన్నారు . ఆదిలాబాద్ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో అంతాకలిసి కట్టుగా పని చేసి ఉమ్మడి కరీంనగర్ ఆదిలాబాద్ నిజామాబాద్ మెదక్ జిల్లాల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వూట్కూరి నరేందర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై వేదికపై ఆసీనులైన మాజీ కేంద్ర మంత్రి వేణుగోపాల చారి బోథ్ అసెంబ్లీ ఇంచార్జి ఆడె గజేందర్ తదితరులు శ్రేణులకు దిశానిర్దేశం చేసారు. అనంతరం ఇటీవల ఎన్నికైన యూత్ కాంగ్రెస్ నాయకులను శాలువాతో సత్కరించారు. ఈకార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి రంగినేని శాంతన్ రావు, అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి సామ రూపేష్ రెడ్డి జిల్లా అధ్యక్షులు సాయి చరణ్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు అర్ఫత్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ వేడుకల్లో కంది శ్రీనన్న



**ఆదిలాబాద్, మహా : అభిమానంతో ఆహ్వానించినవారి వివాహాది శుభ కార్యాలకు కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ అసెంబ్లీ ఇన్‌చార్జి కంది శ్రీనివాసరెడ్డి హాజరయ్యారు. పట్టణంలోని పలు ఫంక్షన్ హాళ్లలో జరిగిన వివాహ వేడుకల్లో ఆయన పాల్గొని పలువురిని కలిసారు.. నూతన వధూవరులు సంగేమ్వార్ సందీప్ - గాయత్రీ అత్యం రాకేష్ - లావణ్య మేదరి ఆదర్శ్ - లావణ్యలను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. నిండూ, నూరేళ్లు సంతోషంగా ఉండాలని, ఆనందమయమైన జీవనం గడపాలని దీవించారు. కొత్త దంపతులకు పెళ్లి కానుకలు బహుకరించి విషెస్ తెలిపారు. వారి కుటుంబ సభ్యులు, బంధువులను ఆప్యాయంగా పలకరించారు. అభివాదం చేస్తూ ముందుకుసాగారు.**

## ఇబ్రహీంపట్నంలో

# ఐదవ తరగతి ప్రవేశ పరీక్ష



- గంట ముందే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలి
- ప్రవేశ పరీక్ష కోసం ఏర్పాట్లు పూర్తి
- గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ మెర్సీ వరూధిని

**ఇబ్రహీంపట్నం, మహా:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 5వ తరగతి ప్రవేశ పరీక్ష ఈ ఆదివారం జరగనున్నాయి. ఈ పోటీ పరీక్షకు విద్యార్థులు సన్నద్ధం అవుతున్నారు. రంగారెడ్డి జిల్లా, ఇబ్రహీంపట్నం కేంద్రంలో ఉన్న గురుకుల పాఠశాలలో ఐదవ తరగతి ప్రవేశ పరీక్ష కేంద్రాన్ని విద్యాశాఖ ఉన్నతాధికారులు ఏర్పాటు చేయడం జరిగింది. పరీక్ష కేంద్రానికి విద్యార్థులు గంట ముందు చేరుకోవాలని ప్రిన్సిపల్ మెర్సీ వరూధిని ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పరీక్షలో ఐదు, ఆరు, ఏడు, ఎనిమిది తరగతులకు కలిసి మొత్తం 651మంది విద్యార్థులు హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ ప్రవేశ పరీక్ష ఆదివారం ఉదయం 11 గంటలకు ప్రారంభమై ఒంటి గంట వరకు కొనసాగుతుందని పాఠశాల ప్రిన్సిపాల్ అన్నారు. విద్యార్థులు హాల్ టికెట్ తో పాటు, ఆధార్ కార్డు తీసుకొని రావాల్సిందిగా తెలిపారు. హాల్ టికెట్లు ఏమైనా తప్పులు ఉన్నట్లయితే, ప్రస్తుతం వారు చదువుతున్న పాఠశాల నుండి బోనోఫైడ్ సర్టిఫికెట్ తీసుకు రావాలని సూచించారు. పరీక్ష రాయడానికి వస్తున్న విద్యార్థులకు కావలసిన మంచినీళ్లు, మెడికల్ వంటి సదుపాయాలను ఏర్పాటు చేయడం జరిగిందని ప్రిన్సిపాల్ మెర్సీ వరూధిని తెలిపారు.

## బ్యాంక్ అధికారులతో ..

# కలెక్టర్ సమీక్షా సమావేశం




**వరంగల్, మహా:** వరంగల్ జిల్లా కలెక్టరేట్లో శుక్రవారం ఆర్ఓఎఫ్ ఆర్ పట్టాభూములకి క్రాప్‌లోన్ పై బ్యాంక్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, డి టి డబ్ల్యూ ఓ, సౌజన్య, లీడ్ బ్యాంకు అధికారి రాజు పాల్గొని జిల్లాలో ఆర్ఓఎఫ్ పట్టాలు కలిగిన రైతుకు క్రాఫ్ లోన్లు మంజూరీలో రైతులు పడుతున్న ఇబ్బందులను గమనించి జిల్లా కలెక్టర్ శుక్రవారం బ్యాంకర్స్ తో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో లో బ్యాంక్ అధికారుల నిబంధనలు అనుసరించి వారికి నివేదికలు సమర్పించాలని డిటిడిఓను ఆదేశిస్తూ రైతులకు క్రాప్ లోను పెండింగ్ లేకుండా చూడాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సమయానికి క్రాప్ లోను అందించేందుకు ప్రణాళికలు తయారుచేసి బ్యాంకర్స్ కు పంపించాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత బ్యాంకుల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక అక్రమంగా రవాణా చేస్తే

# కఠిన చర్యలు

- డీఎస్పీ రవీందర్
- మల్లంపల్లిలో చెక్ పోస్టు ఏర్పాటు




**ములుగు, మహా :** ఇసుక అక్రమ రవాణా, ఓవర్ లోడింగ్ చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ ఎన్. రవీందర్ హెచ్చరించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు శుక్రవారం ములుగు జిల్లా మల్లంపల్లి మండల కేంద్రంలో చెక్ పోస్టు ఏర్పాటు చేశారు. లారీలను ఆపి తనిఖీ నిర్వహించి వే బిల్స్, ఓవర్ లోడింగ్ పరిశీలించారు. ఈ సందర్భంగా డీఎస్పీ రవీందర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ నిబంధనల మేరకు ఇసుక తరలింపు చేపట్టాలన్నారు. నకిలీ బిల్స్, ఓవర్ లోడింగ్ తో వెళితే తప్పనిసరిగా చట్టరిత్యా చర్యలు తీసుకుంటామన్నారు. చెక్ పోస్టు వద్ద విధులు నిర్వర్తించే పోలీసు అధికారులు, సిబ్బంది తప్పనిసరిగా తనిఖీలు నిర్వహించాలని, నిర్లక్ష్యం చేయొద్దన్నారు. ఇసుక అక్రమ రవాణా కు ఎవరైనా పాల్పడినట్లైతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐ శంకర్, ఎస్సై వెంకటేశ్వర్ రావు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# రియల్ ఎస్టేట్‌లో నియర్ ఎస్టేట్ సరికొత్త మైలురాయి!

## వర్చువల్ టెక్నాలజీలో 2000+ లిస్టింగ్‌లను అధిగమించిన నియర్ ఎస్టేట్

### రియల్ వ్యూ 360లో వినియోగదారులకు సరికొత్త సౌకర్యం.. ఏ ప్రాంతంలో ఉన్నా నచ్చిన ప్రాపర్టీనీ సులభంగా చూసుకోవచ్చు

హైదరాబాద్‌లోని టీహబ్ ఇన్నోవేషన్ హబ్ నుంచి ఉద్భవించిన ప్రాప్‌టెక్ స్టార్టప్ 'నియర్ ఎస్టేట్'.. రియల్ ఎస్టేట్ రంగంలో మరో ఘనత సాధించింది. రియల్ ఎస్టేట్ ప్లాట్‌ఫారమ్ (రియల్ వ్యూ 360) వర్చువల్ టెక్నాలజీలో 2000 ప్లస్ లిస్టింగ్‌లను అధిగమించింది. రెండు తెలుగు రాష్ట్రాల్లో రియల్ ఎస్టేట్ మార్కెట్‌లపై బలమైన దృష్టితో నియర్ ఎస్టేట్ అత్యాధునిక వర్చువల్ రియాలిటీ (విఆర్), జియోస్పేషియల్ టెక్నాలజీని ఉపయోగించి.. నివాస, వాణిజ్యపరమైన ఆస్తులను కొనుగోలుదారులు, ఎన్ఆర్ఐ, పెట్టుబడిదారులు ఎలా గుర్తించాలో మూల్యాంకనం చేసే విధానాన్ని మారుస్తోంది.



**తెలుగు మాట్లాడేవారికి గేమ్ ఛేంజర్ :**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ వేగంగా అభివృద్ధి చెందుతున్నాయి. రెండు రాష్ట్రాల్లో పట్టణీకరణ గణనీయంగా పెరుగుతోంది. ఈ నేపథ్యంలో పారదర్శకత, నమ్మకమైన రియల్ ఎస్టేట్ పరిష్కారాలకు మంచి డిమాండ్ ఉంది. ఈ అవసరానికి తగ్గట్లు నియర్ ఎస్టేట్ సంస్థ 'రియల్ వ్యూ 360'తో సరికొత్త విధానాన్ని ప్రవేశపెట్టింది. వినియోగదారులు ఎక్కడున్నా తాము కొనుగోలు చేయాలనుకునే ప్రాపర్టీనీ సైట్ దగ్గరే ఉన్నట్లుగా వర్చువల్‌గా చూసేందుకు వీలు కల్పిస్తోంది. హైదరాబాద్‌లోని మాదాపూర్, గచ్చిబౌలి లాంటి ఐటీ కారిడార్‌లలోని అపార్ట్ మెంట్‌లు, విల్లాల నుంచి.. పెరుగుతున్న పట్టణాలు, జిల్లాలలో ప్లాట్లు, ఇండిపెండెంట్ హోమ్‌ల వరకు కొనుగోలుదారులు ఇప్పుడు వీలైనన్ని ఎక్కువ సైట్స్ వ్యక్తిగతంగా వెళ్లి చూడాల్సిన అవసరం లేకుండా రియల్ వ్యూ 360□ టెక్నాలజీతో ప్రతి వీధితో పాటు మారుమూలలను కూడా సులభంగా అన్వేషించవచ్చు. ఈ టెక్నాలజీ గురించి నియర్ ఎస్టేట్ వ్యవస్థాపకుడు వెంకటరమణ గుద్దేటి మాట్లాడుతూ--- 'మా ప్రయాణం హైదరాబాద్‌లోనే ప్రారంభమైంది. ప్రస్తుతం మా సంస్థ ద్వారా 2,000 ప్రాపర్టీలను చేరుకోవడం మాకు కేవలం ఒక సంఖ్య కాదు.. తెలుగు మాట్లాడే సమాజానికి సేవ చేయాలనే మా నిబద్ధతను సూచిస్తుంది. మేం ప్రతి ఒక్కరికీ ప్రాపర్టీ అన్వేషణను సులభతరం చేయాలనుకుంటున్నాం. మొదటిసారి కొనుగోలు చేసేవారు, వారి కలల ఇంటిని కోరుకునే కుటుంబాల నుంచి తెలంగాణ లేదా ఆంధ్రప్రదేశ్‌లో ఇంటికి పెట్టుబడి పెట్టాలనుకునే ఎన్ఆర్ఐల వరకు అందరికి సులభంగా సౌకర్యవంతమైనదిగా ఉండేలా చూపించడమే మా అంతిమ లక్ష్యం' అని . తెలిపారు.

**స్థానిక బిల్డర్లు, ఏజెంట్లు, కొనుగోలుదారులకు సాధికారత :**

తెలుగు రాష్ట్రాల్లోని బిల్డర్లు, డెవలపర్‌ల కోసం (RealView360) వర్చువల్ ప్లాట్ ఫారమ్ అనేది ఒక ముఖ్యమైన మార్కెటింగ్ టూల్. ఈ రియల్ వ్యూ 360 ద్వారా వర్చువల్ టూర్‌లతో ప్రాపర్టీ షోకేస్‌లు మరింత నమ్మకంగా, ప్రొఫెషనల్‌గా మారుతాయి. అంతర్గత ప్రదేశాలు, చుట్టుపక్కల పరిసరాలు రెండింటిని ఈ ఫుల్ రియల్ వ్యూతో కొనుగోలుదారులలో విశ్వాసాన్ని కలిగిస్తుంది. కొనుగోలుదారులకు విలువైన సమాచారంతో పాటు నిర్ణయాలు తీసుకోవడంలో దోహపడుతుంది. పదే పదే వ్యక్తిగతంగా వెళ్లాల్సిన అవసరాన్ని నిర్మూలిస్తుంది. తద్వారా డెవలపర్లు ఆసక్తిగల కొనుగోలుదారులను మరింత సమర్థవంతంగా ఆకర్షించవచ్చు. రియల్ ఎస్టేట్ ఏజెంట్‌లు పర్సనలైజడ్ గైడ్‌లైన్స్ అందించడంపై దృష్టి పెట్టవచ్చు.

'తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రియల్ ఎస్టేట్ మార్కెట్లు మరిన్ని అవకాశాలతో కళకళలాడుతున్నాయి. మొత్తం ప్రాపర్టీ షోకేస్ ప్రక్రియ మరింత పారదర్శకంగా సౌకర్యవంతంగా ఉంటుంది. తద్వారా స్థానిక వాటాదారులకుబిల్డర్‌లు, ఏజెంట్లు, కస్టమర్‌లకు పూర్తి మద్దతివ్వడంలో మేం సంతోషిస్తున్నాం' అని నియర్ ఎస్టేట్ సహ వ్యవస్థాపకుడు, సీఈఓ రాజేష్ మ్యకల తెలిపారు. ఎవరైనా ఒక వినియోగదారుడు విజయవాడ, వరంగల్, విశాఖపట్నం లేదా విదేశాలలో ఉన్నప్పటికీ, వారు తమకు ఇష్టమైన ప్రాంతంలోని ప్రాపర్టీలు, పరిసరాలను ఈ రియల్ వ్యూ ద్వారా సులభంగా చూసేయొచ్చని పేర్కొన్నారు.

**ప్రపంచ తెలుగు డయాస్పోరాకు రిమోట్ క్యాటరింగ్ :**

విదేశాల్లోని తెలుగు మాట్లాడే డయాస్పోరాతో ముఖ్యంగా యునైటెడ్ స్టేట్స్, మిడిల్ ఈస్ట్, ఆస్ట్రేలియా, యూకేలకు నియర్ ఎస్టేట్ భౌగోళిక అంతరాలకు వారధిగా నిలుస్తోంది. ఎన్ఆర్ఐలు ఇప్పుడు తమ స్వస్థలంలో రియల్ ఎస్టేట్ మార్కెట్‌ను వర్చువల్‌గా అన్వేషించవచ్చు. వారి కుటుంబాలకు సమీపంలో ఉన్న ఇళ్లను లేదా అభివృద్ధి చెందుతున్న వాణిజ్య హాట్‌స్పాట్‌లలో పెట్టుబడులను అంచనా వేయవచ్చు. ఇందుకోసం విమానాలను బుక్ చేసుకొని రావాల్సిన పనిలేదు. సమయం కూడా ఆదా అయ్యేలా ఉన్నచోటనే అన్ని తెలుసుకోవచ్చు. ఈ ప్లాట్‌ఫారమ్ యూజర్ ఫ్రెండ్లీ ఇంటర్‌ఫేస్ కొత్త టెక్నాలజీతో పెద్దగా పరిచయం లేని వారు కూడా సులభంగా వర్చువల్ టూర్‌ల ద్వారా నావిగేట్ చేయొచ్చు.

**టీ-హబ్‌లో ఇన్నోవేషన్, గ్రోత్ :**

భారత అతిపెద్ద టెక్నాలజీ ఇంక్యుబేటర్ (THub) నుంచి పనిచేస్తున్న నియర్‌ఎస్టేట్ వేగంగా ఆవిష్కరణలతో పాటు స్కేల్‌ని పెంచడానికి డైనమిక్ స్టార్టప్ ఎకోసిస్టమ్‌ను ఉపయోగించుకుంది. స్టార్టప్ ఇండియా (DIPP165602) కింద పరిశ్రమ, అంతర్గత వాణిజ్య ప్రమోషన్ విభాగం (DPIIT)చే గుర్తింపు పొందింది. నియర్‌స్టేట్ టెక్నాలజీ అభివృద్ధి చేయడమే కాకుండా కంపెనీ లిస్టింగ్‌లను మరింత విస్తరించేందుకు సపోర్టును కలిగి ఉంది.

**నియర్ ఎస్టేట్ నెక్ట్స్ ప్లానింగ్ ఇదే :**

నియర్‌ఎస్టేట్ (NearEstate.in) ముందుచూపుతో.. ఆగ్మెంటెడ్ రియాలిటీ (AR) ఫీచర్‌లను ఇంటిగ్రేట్ చేయాలని భావిస్తోంది. కొనుగోలుదారులు ఇంటీరియర్‌లను వర్చువల్‌గా కస్టమైజింగ్ విజువల్‌గా చూసే సౌకర్యం కల్పిస్తుంది. తద్వారా అడ్వాన్స్‌డ్ డేటా అనలిటిక్స్ వినియోగదారులకు ప్రాపర్టీలు, మార్కెట్ ట్రెండ్‌లతో కంపేర్ చేసేందుకు వీలుగా ఉంటుంది. మరింత సమాచారంతో సులభంగా నిర్ణయం తీసుకునేందుకు దోహదపడుతుంది. 'ఈ పురోగతిని సాధించడంలో మా లక్ష్యం స్పష్టంగా ఉంది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ బయట నివసించే ప్రజలు రియల్ ఎస్టేట్‌ను గమనించే విధానాన్ని పునర్నిర్వచించడమే. మేం నిరంతర ఆవిష్కరణలకు కట్టుబడి ఉన్నాం. తెలుగు వారు ఎక్కడ ఉన్నా, వారి కొనాలనుకునే ప్రాపర్టీని కనుగొనే టూల్స్, ఇన్‌సైట్స్ కలిగి ఉండేలా చూస్తాం' అని వ్యవస్థాపకుడు వెంకటరమణ గుద్దేటి పేర్కొన్నారు.

**Nearestate.in గురించి :**

హైదరాబాద్‌లోని టిహబ్ కేంద్రంగా ఏర్పడింది నియర్ ఎస్టేట్. ఇదొక ప్రాప్‌టెక్ స్టార్టప్. ఈ ఫ్లాగ్‌షిప్ ప్రొడక్టులో రియల్ వ్యూ 360 (RealView360) భాగంగా ప్రాపర్టీ టూర్లు, అధునాతన వర్చువల్ రియాలిటీ (VR), జియోస్పేషియల్ టెక్నాలజీలను ఉపయోగిస్తుంది. తెలుగు మాట్లాడే కమ్యూనిటీకి ప్రపంచ ప్రేక్షకులకు ఒకేలా సేవలందించేలా ఈ రియల్‌వ్యూ360 టెక్నాలజీతో నియర్ ఎస్టేట్ రియల్ ఎస్టేట్ రంగంలో సరికొత్త సౌకర్యాలకు వేదికగా నిలిచింది. ఇందులో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ మరింత యాక్సస్ అందించేలా నమ్మదగినదిగా నిలుస్తోంది





# మెటాలో ఉద్యోగులకు ఊస్టింగులు.. బాసులకు బోనస్‌లు.. ఏంటీ అన్యాయం?

ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, వాట్సాప్‌ల మాతృ సంస్థ మెటా (Meta).. వివాదాస్పద నిర్ణయాన్ని ప్రకటించింది. తమ టాప్ ఎగ్జిక్యూటివ్‌లకు వారి బేసిక్ పేలో 200 శాతం వరకు బోనస్‌లు (Bonus) ఇవ్వాలని నిర్ణయించింది. తక్కువ పనితీరు పేరుతో 5 శాతం మంది ఉద్యోగులను తొలగించిన (Lay Off)వారం రోజుల్లోనే ఈ నిర్ణయం రావడంతో కంపెనీపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. టాప్ ఎగ్జిక్యూటివ్‌లకు బోనస్‌ల చెల్లింపు నిర్ణయాన్ని ఫిబ్రవరి 13న మెటా డైరెక్టర్ల బోర్డు కమిటీ ఆమోదించింది. పోటీ కంపెనీలలో ఇలాంటి పాత్రలతో పోలిస్తే తమ ఎగ్జిక్యూటివ్ పరిహారం 15 శాతం మేర తక్కువగా ఉందన్న కారణంతో మెటా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. అయితే ఈ బోనస్ ప్రకటన సీఈవో మార్క్ జుకర్‌బర్గ్‌కు వర్తించదని కంపెనీ ఫైలింగ్‌లో పేర్కొంది. అల్ప స్థాయి ఉద్యోగులను తొలగించి బాస్‌లకు బోనస్‌లు ప్రకటించడం తీవ్ర వ్యతిరేకతకు దారితీసింది. ఉద్యోగులను తొలగిస్తూనే ఎగ్జిక్యూటివ్‌లకు భారీగా బోనస్‌లను అందించడం అన్యాయమని విమర్శకులు వాదిస్తున్నారు. కంపెనీలోని ఆదాయ అసమానతల సమస్యలను ఇది ఎత్తి చూపుతుందని పేర్కొంటున్నారు. ఈ నిర్ణయాన్ని మెటా సీఈవో మార్క్ జుకర్‌బర్గ్ (Mark Zuckerberg) సమర్థించుకున్నారు. బోనస్‌లు అత్యుత్తమ ప్రతిభను నిలుపుకోవడానికి కంపెనీ నిరంతర వృద్ధి, విజయాన్ని నిర్ధారించడానికి అవసరమైన ప్రోత్సాహకం అని పేర్కొన్నారు. అయితే ఉద్యోగులు, కార్మిక హక్కుల వాదులు ఇటీవలి తొలగింపుల నేపథ్యంలో బోనస్‌లకు ఇదా సమయం అంటూ ఆందోళన వ్యక్తం చేశారు. ఎగ్జిక్యూటివ్ బోనస్‌లను 200 శాతానికి పెంచాలనే నిర్ణయం మునుపటి 75 శాతం నుండి గణనీయమైన పెరుగుదల. పెరుగుతున్న పోటీ, ఆర్థిక సవాళ్ల మధ్య కార్యకలాపాలను క్రమబద్ధీకరించడానికి, లాభదాయకతను మెరుగుపరచడానికి ఈ చర్య విస్తృత వ్యూహంలో భాగమని కంపెనీ చెబుతోంది.

# దేశం-విదేశం NATIONAL-INTERNATIONAL

# అర్ధరాత్రిళ్లు మెసేజ్‌లు.. అశ్లీలతే అవుతుంది!



పరిచయం లేని మహిళలకు అర్ధరాత్రిళ్లు మెసేజ్‌లు పంపడం.. అశ్లీలత కిందకే వస్తుందని ముంబై సెషన్స్ కోర్టు తీర్పు ఇచ్చింది. ఈ క్రమంలో ఓ మాజీ కార్పొరేటర్‌కు అశ్లీల సందేశాలు పంపాడనే కేసులో ఓ వ్యక్తికి కింది కోర్టు విధించిన శిక్షను సమర్థించింది. "మీరంటే ఇష్టం, మీరు చూడడానికి బాగున్నారు, అందంగా ఉన్నారు, మీకు వివాహం అయ్యిందా? లేదా?, మీరు సన్నగా ఉన్నారు!!.." అంటూ.. తెలియని మహిళలకు అర్ధరాత్రిళ్లు సందేశాలు పంపడం సరికాదు. ఈ చర్య అశ్లీలత(Obscene) కిందకే వస్తుంది. సమాజంలో పేరు ప్రఖ్యాతలు ఉన్నవాళ్లు, వాళ్ల భాగస్వాములు ఇలాంటి వాటిని తట్టుకోలేరు. ప్రత్యేకించి.. ఒకరికొకరు పరిచయం లేని సమయంలో అస్సలు భరించలేరు" అని అడిషనల్ సెషన్స్ జడ్జి డీజీ ధోబ్లే వ్యాఖ్యానించారు. అయితే రాజకీయ వైరంతోనే ఆమె తనపై తప్పుడు కేసు పెట్టిందని ఆ వ్యక్తి వాదించగా.. కోర్టు ఆ వాదనను తోసిపుచ్చింది. ఏ మహిళ తెలిసి తెలిసి తప్పుడు కేసుతో తన పరువును పణంగా పెట్టాలనుకోదని వ్యాఖ్యానించింది. ఈ కేసులో నిందితుడు బాధిత మహిళకు వాట్సాప్ ద్వారా అసభ్యకరమైన సందేశాలు పంపినట్లు ప్రాసిక్యూషన్ రుజువు చేసిందని, కాబట్టి నిందితుడు ట్రయల్ కోర్టు విధించిన శిక్షకు అర్హుడు అని సెషన్స్ కోర్టు స్పష్టం చేసింది. ముంబై బోరివాలీ ఏరియాకు చెందిన మాజీ కార్పొరేటర్‌కు.. 2016 జనవరిలో నార్సింగ్ గుడే అనే వ్యక్తి వాట్సాప్ సందేశాలు పంపాడు. "మీరు చూడడానికి బాగుంటారు.. మీరంటే ఇష్టం. మీకు పెళ్లైందా?" అంటూ అర్ధరాత్రిళ్లు మెసేజ్‌లు పంపాడు. దీనిపై ఆమె పోలీసులకు ఫిర్యాదుచేయడంతో కేసు నమోదు చేసుకుని నార్సింగ్‌ను అరెస్ట్ చేశారు ఆరేళ్ల తర్వాత.. మేజిస్ట్రేట్ కోర్టు నార్సింగ్‌ను దోషిగా నిర్ధారించి.. మూడు నెలల శిక్షను విధించింది. అయితే ఈ శిక్షను అతను సవాల్ చేయగా.. తాజాగా ట్రయల్ కోర్టు తీర్పును సెషన్స్ కోర్టు సమర్థించింది.

# దేవుడే దిగి వచ్చినా.. డీకేఎస్ వ్యాఖ్యలపై దుమారం

**బెంగళూరు:** కాంగ్రెస్ సీనియర్ నేత, కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర విమర్శలకు దారి తీశాయి. భగవంతుడే స్వయంగా వచ్చినా బెంగళూరు నగరం బాగుచేయలేడంటూ వ్యాఖ్యానించారాయన. దీంతో ఇటు నగరవాసులు.. అటు రాజకీయ వర్గాలు ఆయనపై మండిపడుతున్నాయి. 'బెంగళూరు నగరాన్ని రాత్రికి రాత్రే మార్చేయలేం. ఈ మహా నగరం ఏ రెండేళ్లకో, మూడేళ్లకో మారదు. ఒకవేళ దేవుడే తల్చుకున్నా(Even God) అది సాధ్యపడదు. నగరాన్ని బాగు చేయాలంటే.. ఒక నిర్దిష్టమైన ప్రణాళికతో అది జరగాల్సిందే తప్ప మరో మార్గం లేదు" అని శివకుమార్ ఓ వర్క్‌షాప్‌లో వ్యాఖ్యానించారు. సిలికాన్ వ్యాలీ ఆఫ్ ఇండియాగా బెంగళూరులో ట్రాఫిక్‌జామ్(Bengaluru Traffic Troubles) వాహనదారులకు నిత్యం నరకం చూపిస్తుంటుంది. ఈ మధ్యకాలంలో అది మరీ పెరిగిపోవడంతో.. పలువురు మేధావులు కూడా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో స్వయానా డిప్యూటీ సీఎం నెగెటివ్ కామెంట్లు చేయడంతో ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. అధికారంలోకి రాగానే ట్రాఫిక్ సమస్య నుంచి గట్టెక్కించేందుకు ప్రాజెక్టులను ప్రకటించారే తప్ప.. వాటిని ఆచరణలోకి తీసుకురావడంలో మాత్రం అలసత్వం ప్రదర్శిస్తున్నారంటూ ప్రభుత్వంపై మండిపడుతున్నారు. ప్రముఖ ఆర్థిక వేత్త, ఆరిన్ కాపిటల్ చైర్మన్ మోహన్‌దాస్ పై(Mohan Das Pai) డీకేఎస్ స్టేట్‌మెంట్‌పై ఫైర్ అయ్యారు.



"శివకుమార్‌గారూ.. మీరు మంత్రి అయ్యి రెండేళ్లు కావొస్తోంది. ఒక బలమైన నేతగా మీకు ఆహ్వానం పలికాం. కానీ, మా బతుకులు మరింత హీనంగా తయారవుతున్నాయి' అంటూ ఎక్స్ ఖాతాలో ఆయనొక సందేశం ఉంచారు. అలాగే.. బెంగళూరులో ట్రాఫిక్ కష్టాల నుంచి గట్టెక్కించే ప్రాజెక్టులెన్నో నిలిచిపోయాయని అంటున్నారాయన. ఫుట్‌పాత్‌ల పరిస్థితి దారుణంగా ఉందని, ప్రజారవాణా వ్యవస్థ కూడా సరిపడా లేదని తెలిపారు. యుద్ధ ప్రతిపాదికన చర్యలు చేపట్టాలని, నగరానికి సుమారు 5,000 కొత్త ఎలక్ట్రిక్ బస్సులు అవసరమని, మెట్రో రైలును విస్తరించాల్సిన అవసరం ఉందని మోహన్‌దాస్ అభిప్రాయపడ్డారు. ఇక రాజకీయంగానూ డీకే శివకుమార్ వ్యాఖ్యలు విమర్శలకు దారితీశాయి. "బ్రాండ్ బెంగళూరు" అంటూ నినాదం ఇచ్చిన వ్యక్తి.. ఇవాళ దేవుడు కూడా సరి చేయలేడంటూ వ్యాఖ్యానించడం దురదృష్టకరమని బీజేపీ అంటోంది. ప్రజలకు సేవ చేసే అవకాశం దేవుడు ఇసతే.. ఈ ప్రభుత్వం అభివృద్ధిని విస్మరించిందని బీజేపీ నేత మోహన్ కృష్ణ విమర్శించారు. అయితే విమర్శల నేపథ్యంలో డీకే శివకుమార్ స్పందించారు. బెంగళూరు సమస్యలను పరిష్కరించే బాధ్యతకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఇప్పటికే నగరంలో కొత్త రోడ్ల నిర్మాణం, ట్రాఫిక్ సమస్యను తప్పించే ప్రణాళికతో కూడిన హ్యాండ్‌బుక్‌ను రిలీజ్ చేశామని అంటున్నారు.

శత్రువు దాడులకు 'అటానమస్' కౌంటర్..

# యూఎస్ కంపెనీతో ఎమ్అండ్ఎం ఒప్పందం

**ముంబయి:** అత్యాధునిక భద్రతా,నిఘా సాంకేతికత అభివృద్ధి చేయడంలో పేరుగాంచిన అమెరికాకు చెందిన అండ్యూరిల్ గ్రూపుతో వ్యూహాత్మక ఒప్పందం కుదుర్చుకున్నట్లు మహీంద్రా అండ్ మహీంద్రా(ఎమ్అండ్ఎమ్) కంపెనీ తెలిపింది. అండ్యూరిల్ గ్రూపు సహకారంతో కృత్రిమమేధ (ఏఐ) ఆధారంగా నడిచే అటానమస్ (స్వయం ప్రతిపత్తి) మారిటైమ్ సిస్టమ్స్, కౌంటర్ అన్ మ్యాన్డ్ ఏరియల్ సిస్టమ్(సీయూఎస్ఎస్) సొల్యూషన్స్, నెక్స్ట్ జనరేషన్ కమాండ్ అండ్ కంట్రోల్ సాఫ్ట్‌వేర్‌లు తయారు చేయడంపై దృష్టి సారించినట్లు తెలిపింది. ఈ అత్యాధునిక సాంకేతికతతో ప్రాంతీయ భద్రత మరింత పటిష్టమవుతుందని పేర్కొంది. ఇంతేగాక మాడ్యులార్ అటానమస్ అండర్‌వాటర్ వెహికిల్స్(ఏయూవీ)లను అభివృద్ధి చేసేందుకు అండ్యూరిల్‌తో కుదిరిన ఒప్పందం ఎంతగానో ఉపయోగపడుతుందని ఎమ్అండ్ఎమ్ తెలిపింది. సముద్ర తీర ప్రాంత భద్రత,నిఘాకు ఏయూవీలు ఎంతగానో ఉపయోగపడతాయని,ఏయూవీలతో జలాల లోపల మోహరించే ఆయుధ సంపత్తి మరింతగా పెరుగుతుందని పేర్కొంది. ఇవే కాకుండా డ్రోన్ దాడులను గర్తించి నిర్వీర్యం చేసే సీయూఏఎస్ సాంకేతికత అభివృద్ధి కోసం రెండు కంపెనీలు పనిచేస్తాయని తెలిపింది. డ్రోన్‌లతో పెరిగిన వైమానక దాడుల ముప్పును అరికట్టడంలో సీయూఏఎస్ సాంకేతికత దోహదపడుతుందని వెల్లడించింది.

# మన ట్వీట్లలో ఎవరు గెలిచారో చూద్దామా? డీఎంకేకు బీజేపీ సవాల్

**చెన్నై:** అటు బీజేపీ ఇటు డీఎంకే. తమిళనాడు వేదికగా సాగుతున్న సోషల్ మీడియా రచ్చ ఇప్పట్లో ఆగేలా కనిపించడం లేదు. 'నువ్వెంత అంటే నువ్వెంత' అనే స్థాయిలో వారి సోషల్ మీడియా వార్ సాగుతోంది. దీనింతటికీ 'గెట్ అవుట్ మోదీ' అంటూ సోషల్ మీడియాలో డీఎంకే చేసిన హ్యాష్ ట్యాగ్ ప్రధాన కారణంగా నిలిచింది. గత కొద్దిరోజులుగా కేంద్రం, తమిళనాడు ప్రభుత్వం మధ్య మాటల యుద్ధమే సాగుతోంది. హిందీ భాషను అమలు చేయడాన్ని డీఎంకే(DMK) వ్యతిరేకిస్తోంది. ఇది కాస్తా ఇరు పార్టీల మధ్య సోషల్ మీడియా వార్ కు దారి తీసింది. ఈ క్రమంలోనే డీఎంకే ఐటీ వింగ్ సోషల్ మీడియాలో 'గెట్ అవుట్ మోదీ' హ్యాష్ ట్యాగ్ ను కోడ్ చేసింది. దీనిపై బీజేపీ నేతలు మండిపడుతున్నారు. తమిళనాడు రాష్ట్ర బీజేపీ సైతం 'గెట్ అవుట్ స్టాలిన్' పేరుతో హ్యాష్ ట్యాగ్ ను కౌంటర్ గా సోషల్ మీడియా(Social Media)లో వదిలింది. ఇరు పార్టీల ట్వీట్లకు సంబంధించి తమిళనాడు బీజేపీ(BJP) చీఫ్ కె అన్నామలై మాట్లాడుతూ.. ఈ రెండు హ్యాష్ ట్యాగ్ లను కోడ్ చేస్తూ 'ఎవరు గెలిచారో చూసుకుందామా' అంటూ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు డీఎంకేకు. ' మీరు గెట్ అవుట్ మోదీ' హ్యాష్ ట్యాగ్ ను రాత్రి పూట రిలీజ్ చేశారు. ఆపై ఉదయం ఆరు గంటలకు 'గెట్ అవుట్ స్టాలిన్' హ్యాష్ ట్యాగ్ ను ట్రెండింగ్‌లోకి తెచ్చాం. ఇక్కడ ఎవరు హ్యాష్ ట్యాగ్ ఎక్కువ రీచ్ అయ్యిందో చూద్దామా. ఇందుకోసం మీకున్న అన్ని వనరులను ఉపయోగించుకుండి. మన ఇద్దరి ట్వీట్లలో ఎవరిది ఎక్కువ ప్రజల్లోకి పోయిందో చూద్దాం" అంటూ డీఎంకే కు చాలెంజ్ విసిరారు అన్నామలై. ఇదే సమయంలో తమిళనాడులో డీఎంకే ప్రభుత్వం అన్ని రంగాల్లోనూ విఫలమైందన్నారు అన్నామలై. ప్రధానంగా పిల్లలకు భద్రత కల్పించడంలో డీఎంకే ప్రభుత్వం పూర్తిగా చతికిలబడిందన్నారు.



# ఘోర రోడ్డు ప్రమాదం

## ట్రక్కును ఢీ కొట్టిన బస్సు.. ఏడుగురు మృతి

**గాంధీ నగర్ :** గుజరాత్‌లో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. కచ్ జిల్లాలో జరిగిన ఘోరరోడ్డు ప్రమాదంలో ఏడుగురు ప్రయాణికులు దుర్మరణం పాలయ్యారు. శుక్రవారం కీరా ముంద్రా రహదారి మార్గంలో 40మంది ప్రయాణికులతో వెళ్తున్న ఓ బస్సు ట్రక్కును బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఏడుగురు ప్రయాణికులు అక్కడికక్కడే మరణించారు. పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. రోడ్డు ప్రమాదంతో అప్రమత్తమైన స్థానికులు, ఇతర వాహనదారులు క్షతగాత్రులను అత్యవసర చికిత్స నిమిత్తం స్థానిక ఆస్పత్రికి తరలించారు. వారికి చికిత్స కొనసాగుతుండగా.. ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది. ప్రమాదంపై సమాచారం అందుకున్న పోలీసులు సహాయక చర్యల్ని ముమ్మరం చేశారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.



## అదే నిజమైన మనశ్శాంతి!


'ఒంటరితనం విలువైనది. మనతో మనం మాట్లాడుకునే అవకాశం ఒంటరితనం వల్లే లభిస్తుంది. మానసిక ఇబ్బందులతో బాధపడుతున్న వాళ్లకు ఒంటరితనాన్ని మించిన మందు లేదు.' అని చెప్పకొచ్చింది అందాలభామ సమంత. తనకు మనసు బాగుండకపోతే వెంటనే తమిళనాడు కోయంబత్తూర్‌లోని ఇషా ఫౌండేషన్లో వాలిపోతుంది సమంత. అక్కడ ధ్యానం, యోగ సాధనతో ఆమె ఉపశమనం పొందుతూ ఉంటుంది. సద్గురు వద్ద సాధన చేస్తూ తాను దిగిన ఫొటోలు, వీడియోలను సోషల్‌మీడియాలో షేర్ చేసింది సమంత. ఈ సందర్భంగా ఆమె ఇంకా మాట్లాడుతూ 'మనుషులు ఒంటరిగా ఉండటం అంటే ఈ రోజుల్లో కష్టం. చేతిలో ఫోన్ ఉంటే ప్రపంచం మనతో ఉన్నట్టే. ఫోన్ చూస్తూ కూర్చోవడం కూడా ఒంటరితనం అవ్వదు. నిజంగా మానసిక ఒత్తిడి నుంచి బయటపడాలనుకునేవారికి నా సలహా ఒక్కటే. ముందు మీ చేతిలో ఉన్న ఫోన్ తీసి అవతల పారేయండి. కమ్యూనికేషన్‌కి దూరంగా ఉండండి. నీకు నువ్వే తోడవ్వాలి. అలా ఒక్కరోజు ఉండి చూడు. మనశ్శాంతి అంటే ఏంటో తెలుస్తుంది.' అని పేర్కొన్నది సమంత.



### తమిళ దర్శకుడు శంకర్ ఆస్తులను
## సీజ్ చేసిన ఈడీ



తమిళ దిగ్గజ దర్శకుడు శంకర్‌కి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) షాక్ ఇచ్చింది. 2010లో శంకర్ దర్శకత్వంలో వచ్చి విడుదలైన రోబో కాపీ రైట్ సినిమా విషయంలో మనీలాండరింగ్ కింద శంకర్‌కి చెందిన రూ.10 కోట్లకు పైగా విలువైన మూడు స్థిరాస్తులను ఈడీ జప్తు చేసింది. తమిళనాడుకి చెందిన అరూర్ తమిళనాథన్ అనే వ్యక్తి తన జిగుబా పుస్తకంలోని కథను కాపీ కొట్టి శంకర్ రోబో తెరకెక్కించినట్లు 2011లో ఎగ్మోర్ కోర్టులో పిటిషన్ దాఖలు చేశాడు. 1957 కాపీరైట్ యాక్ట్ ఉల్లంఘించిన నేపథ్యంలో శంకర్‌పై చర్యలు తీసుకోవాలని పిటిషన్‌లో తమిళనాథన్ పేర్కొన్నాడు. అయితే ఈ పిటిషన్‌పై ఎగ్మోర్ కోర్ట్ తాజాగా విచారణ చేపట్టింది. ఈ కేసు విషయంలోనే ఫిల్మ్ అండ్ టెలివిజన్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ ఇండియా FTII నివేదిక కూడా శంకర్ వ్యతిరేకంగా రావడంతో పాటు జిగుబా కథ రోబో సినిమాకి దగ్గర పోలికలున్నాయని తెలిపింది. దీంతో శంకర్ కాపీరైట్‌లోని సెక్షన్ 63ను ఉల్లంఘించినట్టు ఈడీ స్పష్టం చేసింది. అలాగే రోబో సినిమాకు పారితోషకంగా 11.5 కోట్ల రూపాయలను శంకర్ అందుకున్నట్లు ఈడీ గుర్తించింది. ఈ నేపథ్యంలోనే మనీలాండరింగ్ నిరోధక చట్టం ప్రకారం ఫిబ్రవరి 17న ఆస్తులను జప్తు చేసినట్లు ఈడీ వెల్లడించింది.



## చిరంజీవి తల్లి అంజనాదేవికి అస్వస్థత!

మెగాస్టార్ చిరంజీవి తల్లి అంజనాదేవి అస్వస్థతకు గురైయినట్లు తెలుస్తుంది. దీనికి సంబంధించి ప్రస్తుతం వార్తలు వైరల్ అవుతున్నాయి. శుక్రవారం తెల్లవారుజామున అంజనాదేవి అస్వస్థతకు గురవడంతో కుటుంబసభ్యులు నగరంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించినట్లు తెలుస్తోంది. వైద్యులు చికిత్స అందిస్తున్నట్లు సమాచారం. అయితే, ఈ విషయంపై మెగా ఫ్యామిలీ నుంచి అధికారికంగా ఎలాంటి ప్రకటనా వెలువడలేదు. మరోవైపు తల్లి అనారోగ్యం విషయం తెలిసి విజయవాడ నుంచి పవన్ కల్యాణ్ హుటాహుటిన హైదరాబాద్ చేరుకున్నట్లు సమాచారం. చిరంజీవి ప్రస్తుతం దుబాయ్ పర్యటనలో ఉన్నాడు. భార్య సురేఖతో కలిసి గురువారం పెళ్లిరోజు జరుపుకున్న చిరు. అనంతరం దుబాయ్‌కి వెళ్లాడు. అయితే అంజనాదేవి పరిస్థితి తెలుసుకున్న చిరు వెంటనే బయలుదేరినట్లు తెలుస్తుంది. కొణిదెల వెంకటరావును వివాహం చేసుకున్న అంజనాదేవి.. ఐదుగురికి జన్మనిచ్చింది. ఇందులో మొదటి సంతానం చిరంజీవి కాగా.. ఆ తర్వాత విజయ దుర్గ కొణిదెల, కొణిదెల మాధవి, కొణిదెల నాగేంద్రబాబు, కొణిదెల పవన్ కళ్యాణ్ ఉన్నారు.

## ఆ భాషల్లో పాడటం కష్టం




గాయనిగా శ్రేయాఘోషల్ కెరీర్ నిజంగా విభిన్నం. బాలీవుడ్ విఖ్యాత గాయనీమణులు లతా మంగేష్కర్, అనురాధా పడ్వాల్, ఆశా భోంస్లే ఇతర భాషల్లో పాటలు పాడినా.. అరుదుగా మాత్రమే పాడేవారు. కానీ శ్రేయాఘోషల్ అలా కాదు. కెరీర్ మొదలుపెట్టిన నాటి నుంచి దేశంలోని అన్ని భాషల్నీ చుట్టేస్తూ జాతీయ గాయనిగా హవా సాగిస్తున్నారు. ప్రస్తుతమైతే శ్రేయా ఘోషల్‌ని ఓ భాషకు కట్టేయలేం. అన్ని భాషలూ ఆమెవే. రీసెంట్‌గా 'తండేల్'లో ఆమె పాడిన 'హైలెస్సో.. హైలస్సా..' పాట తెలుగు రాష్ట్రాల్లో మోగిపోతున్నది. త్వరలో ఆమె తమిళనాడులోని చెన్నై, కోయంబత్తూర్‌లలో మ్యూజికల్ లైవ్ కాన్సర్ట్‌ను నిర్వహించనుంది. ఈ సందర్భంగా చెన్నైలో ఆమె విలేకరులతో ముచ్చటించింది. సంగీతమంటే తనకెంతో ఇష్టమని, భాషలకు అతీతమైన అభిమానం తన పాటలకు లభించడం అదృష్టంగా భావిస్తున్నానని ఈ సందర్భంగా శ్రేయాఘోషల్ అన్నారు. మిగతా భాషలతో పోలిస్తే తమిళ, మలయాళ భాషల్లో పాటలు పాడటం కాస్త కష్టంగా ఉంటుందని, అందుకే ఆ భాషల్లో పాడటానికి కాస్త సమయం ఎక్కువ తీసుకుంటానని శ్రేయా తెలిపారు. ఈ ప్రెస్‌మీట్ అనంతరం 'మున్నే వా ఎన్ అన్బే వా..' అంటూ తమిళ గీతాన్ని ఆలపించి అభిమానుల్ని అలరించారు శ్రేయా ఘోషల్.



# క్రీడా వార్తలు | SPORTS NEWS





## రంజీ ఫైనల్లో కేరళ వర్సెస్ విదర్భ

**నాగపూర్:** రంజీ ట్రోఫీ రెండో సెమీఫైనల్లో ముంబై జట్టు ఓటమి పాలైంది. 80 రన్స్ తేడాతో విదర్భ విజయం సాధించి ఫైనల్లోకి ప్రవేశించింది. 406 రన్స్ టార్గెట్‌తో రెండో ఇన్నింగ్స్ ఆడిన ముంబై జట్టు.. ఇవాళ అయిదో రోజు 325 రన్స్ చేసి ఆలౌటైంది. ముంబై జట్టులో శార్దూల్ ఠాకూర్ హాఫ్ సెంచరీ చేశాడు. విదర్భ బౌలర్ హర్ష్ దూబె.. తన ఖాతాలో అయిదు వికెట్లు వేసుకున్నాడు. విదర్భ ఫస్ట్ ఇన్నింగ్స్‌లో 383, రెండో ఇన్నింగ్స్‌లో 292 రన్స్ చేసింది. అయితే ముంబై తన ఫస్ట్ ఇన్నింగ్స్‌లో 270 రన్స్ మాత్రమే చేసి ఆలౌటైంది. ఇక గుజరాత్, కేరళ మధ్య జరిగిన తొలి సెమీఫైనల్ డ్రా అయ్యింది. అయితే ఫస్ట్ ఇన్నింగ్స్‌లో కేరళ ఆధిక్యం సాధించడం వల్ల ఆ జట్టు ఫైనల్‌కు క్వాలిఫై అయ్యింది. రంజీ చరిత్రలో తొలిసారి కేరళ ఫైనల్‌కు ఎంట్రీ ఇచ్చింది. కేరళ తన ఫస్ట్ ఇన్నింగ్స్‌లో కేవలం రెండు పరుగుల ఆధిక్యం మాత్రమే సాధించింది. కానీ లీడ్ వల్ల ఆ జట్టు ఫైనల్‌కు ప్రవేశించింది. కేరళ తొలి ఇన్నింగ్స్‌లో 457 , రెండో ఇన్నింగ్స్‌లో 4 వికెట్లకు 114 రన్స్ చేసింది. గుజరాత్ తన తొలి ఇన్నింగ్స్‌లో 455 రన్స్ చేసింది. ఫిబ్రవరి 26వ తేదీ నుంచి కేరళ, విదర్భ మధ్య ఫైనల్ మ్యాచ్ జరగనున్నది.

## శ్రీనిధి ఎఫ్‌సీ అదుర్స్



**జైపూర్:** ప్రతిష్ఠాత్మక ఐలీగ్‌లో శ్రీనిధి దక్కన్ ఫుట్‌బాల్ క్లబ్(ఎస్‌డీఎఫ్‌సీ) మళ్లీ గెలుపు బాట పట్టింది. టోర్నీలో పడుతూ లేస్తూ సాగుతున్న శ్రీనిధి టీమ్ గురువారం జరిగిన మ్యాచ్‌లో 21తో రాజస్థాన్ యునైటెడ్ ఎఫ్‌సీపై అద్భుత విజయం సాధించింది. శ్రీనిధి తరపున అంజెలో ఒర్లీన్(43ని), డేవిడ్ కాస్టెండా(73ని) గోల్స్ చేయగా, మైకోల్ కాబ్రెరా(75ని)రాజస్థాన్‌కు ఏకైక గోల్ అందించాడు. ఈ విజయంలో శ్రీనిధి ప్రస్తుతం 19 పాయింట్లతో 8వ స్థానంలో కొనసాగుతున్నది.

## మీకు మరో అవకాశం ఉంటుందని తెలుసుకోండి

### చాహల్‌తో విడాకుల వేళ ధనశ్రీ పోస్ట్ వైరల్




అంతా ఊహించినట్లే జరిగింది. గత కొన్ని నెలలుగా టీమ్‌ఇండియా క్రికెటర్ యజువేంద్ర చాహల్, ధనశ్రీ వర్మ దంపతులు విడిపోతున్నారన్న వార్తలు నిజమయ్యాయి. గురువారం ముంబై బాంద్రాలోని ఫ్యామిలీ కోర్టుకు హాజరైన చాహల్, ధనశ్రీకి జడ్జీ విడాకులు మంజూరు చేశారు. విడాకులపై చాహల్, ధనశ్రీ తమ సోషల్‌మీడియా అకౌంట్లలో తమదైన శైలిలో రాసుకొచ్చారు.

'మనం పడే బాధలు, ఎదుర్కొనే పరీక్షలను కొంతకాలం తర్వాత ఆ దేవుడు ఆశీర్వాదాలుగా మార్చగలడని తెలిసింది. మీరు ఈ రోజు ఏదైనా విషయం గురించి ఒత్తిడి, ఆందోళనకు గురైతే మీకు మరో అవకాశం ఉందన్న విషయాన్ని తెలుసుకోండి. బాధలను మర్చిపోయి దేవుడిని ప్రార్థించండి. ఆయనపై మీకున్న విశ్వాసమే అంతా మంచి జరిగేలా చేస్తుంది' అంటూ ధనశ్రీ ఎమోషనల్‌గా పోస్ట్ పెట్టింది. 'ఒత్తిడి నుంచి ఆశీర్వాదం' వరకూ అంటూ ఈ పోస్ట్‌కు క్యాప్షన్ ఇచ్చింది.


అంతకుముందు చాహల్ కూడా దేవుడికి కృతజ్ఞతలు అంటూ ఓ పోస్టు పెట్టారు. ఆ దేవుడు తనని లెక్కలేనన్ని సార్లు రక్షించాడని పేర్కొన్నారు. క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నానని గుర్తించేలోపే భగవంతుడు దాన్నుంచి బయటపడేశాడని గుర్తు చేసుకున్నారు. ఎల్లప్పుడూ తనకు రక్షణగా ఉన్న ఆ దేవుడికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నా అంటూ ఇన్‌స్టా పోస్ట్‌లో రాసుకొచ్చారు. అయితే, ఇద్దరూ తమ పోస్ట్‌లో విడాకుల గురించి ప్రస్తావించకపోవడం గమనార్హం.

కాగా, ధనశ్రీచాహల్ జంట నిన్న కోర్టుకు హాజరైనట్లు జాతీయ మీడియా పేర్కొంది. తొలుత ఈ ఇద్దరికి 45నిమిషాల పాటు కౌన్సిలింగ్ ఇచ్చిన జడ్జీ విడిపోవడానికి గల కారణాలు తెలుసుకున్నారు. పరస్పర అంగీకారంతో ఈ నిర్ణయానికి వచ్చినట్లు తెలుపడంతో జడ్జీ విడాకులకు ఆమోదం తెలిపినట్లు తెలిసింది. ఇక ధనశ్రీకి భరణంగా రూ.60 కోట్లు చెల్లించేందుకు చాహల్ సిద్ధమయ్యాడని వార్తలు చక్కర్లు కొడుతున్నాయి.

చాహల్.. దంత వైద్యురాలైన ధనశ్రీ 2020 డిసెంబర్ 22న పెండ్లి చేసుకున్నారు. కొరియోగ్రాఫర్‌గా, సోషల్‌మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్‌గా తనకంటూ గుర్తింపు తెచ్చుకుంది ధనశ్రీ. పెళ్లి తర్వాత వీళ్లిద్దరూ ఇన్‌స్టాలో రీల్స్ చేస్తూ ఫ్యాన్స్‌ను అలరిస్తూనే ఉన్నారు. అయితే, ఇటీవలే ధనశ్రీ తన పేరు నుంచి 'చాహల్' నేమ్‌ను తీసేయడంతో ఈ జంట విడాకులు తీసుకోబోతోందంటూ పుకార్లు వ్యాపించాయి. ఆ తర్వాత చాహల్ సైతం 'న్యూ లైఫ్ లోడెడ్' అంటూ ఇన్‌స్టా స్టోరీస్‌లో రాసుకొచ్చాడు. దీంతో వీరు విడాకులు తీసుకోవడం ఖాయం అని ప్రచారం జరిగింది. ఈ క్రమంలోనే వీరు తమ సోషల్ మీడియా ఖాతాలో ఒకరినొకరు అన్‌ఫాలో చేసుకోవడంతో ఆ వార్తలకు మరింత ఆజ్యంపోసినట్లైంది. ఈ క్రమంలోనే తాజాగా వీరిద్దరికీ విడాకులు మంజూరయ్యాయి.

### గంగూలీ బయోపిక్‌లో
## రాజ్ కుమార్ రావు..





టీమ్ ఇండియా మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీజీవిత చరిత్ర ఆధారంగా ఓ సినిమా రాబోతుందని గత కొన్ని రోజులుగా వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. అయితే ఈ మూవీలో దాదా పాత్రలో ప్రముఖ బాలీవుడ్ నటుడు రాజ్ కుమార్ రావు నటించబోతున్నట్లు తెలుస్తుంది. తాజాగా ఇదే విషయంపై గంగూలీ స్పందించాడు. "నేను విన్నంతవరకు నా బయోపిక్‌లో బాలీవుడ్ నటుడు రాజ్‌కుమార్ రావు నటించబోతున్నాడు. అయితే ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించి ఇంకా క్లారిటీ రావాల్సి ఉంది. అలాగే ఇది ప్రకటించిన అనంతరం తెరపైకి రావడానికి కనీసం సంవత్సరం కంటే ఎక్కువ సమయం పడుతుందంటూ" గంగూలీ చెప్పుకొచ్చాడు. మరోవైపు ఈ ప్రాజెక్ట్‌కి సంబంధించి రాజ్ కుమార్ రావుని సంప్రదించగా.. అతడు ఓకే చెప్పినట్లు తెలుస్తుంది. కాగా దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఈ చిత్రాన్ని లవ్ ఫిల్మ్స్ తెరకెక్కించనుండగా.. విక్రమాదిత్య మొత్వానీ దర్శకత్వం వహించనున్నాడు. మరోవైపు ఇప్పటికే పారిశ్రామిక వేత్త శ్రీకాంత్ బయోపిక్‌లో నటించిన రాజ్ కుమార్ రావు దాదా బయోపిక్‌లో నటిస్తే ఎలా ఉంటాడో అని ప్రేక్షకులు ఎదురుచూస్తున్నారు. గంగూలీ క్రికెట్ కెరీర్ విషయానికి వస్తే.. భారత్ తరపున అతడు 113 టెస్టులు మరియు 311 వన్డేలు ఆడాడు. లెఫ్ట్ హ్యాండ్ బ్యాటర్ అయిన గంగూలీ అంతర్జాతీయ కెరీర్‌లో అన్ని ఫార్మాట్లలో కలిపి 18,575 పరుగులు చేశాడు. 2008లో క్రికెట్ నుంచి రిటైర్ అయిన అనంతరం బెంగాల్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడిగా.. తరువాత భారత క్రికెట్ నియంత్రణ మండలి అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వర్తించాడు

### మాజీ క్రికెటర్ సౌరవ్ గంగూలీ కాన్వాయ్‌కు ప్రమాదం

కోల్‌కతా: టీమిండియా మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ ప్రయాణిస్తున్న కాన్వాయ్ ప్రమాదానికి గురైంది. అయితే ఆయనకు ఎటువంటి గాయాలు కాలేదు. పశ్చిమ బెంగాల్‌లోని పుర్బా బర్ధమాన్ జిల్లాలో ఈ ప్రమాదం జరిగింది. దుర్గాపూర్ ఎక్స్‌ప్రెస్‌వేపై ఉన్న దంతన్‌పుర్ వద్ద ఘటన చోటుచేసుకున్నది. గంగూలీ ప్రయాణిస్తున్న కారును.. వేగంగా వెళ్తున్న లారీ ఓవర్‌టేక్ చేసింది. ఆ సమయంలో గంగూలీ ప్రయాణిస్తున్న కారు డ్రైవర్ సడెన్ బ్రేక్ వేశాడు. దీంతో అతడి కాన్వాయ్‌లోని వాహనాలు ఒక్కొక్కటి ఢీకొన్నట్లు బెంగాల్ పోలీసు వెల్లడించారు. వెనుక భాగం నుంచి కాన్వాయ్‌లోని కారు గంగూలీ వాహనాన్ని ఢీకొట్టినట్లు పోలీసులు తెలిపారు. కాన్వాయ్‌లోని రెండు వాహనాలు ధ్వంసం అయ్యాయి. బుర్ద్వాన్ యూనివర్సిటీలో కార్యక్రమానికి హాజరయ్యేందుకు వెళ్తున్న సమయంలో ప్రమాదం జరిగింది. అయితే కాస్త ఆలస్యంగా ఆ కార్యక్రమంలో గంగూలీ పాల్గొన్నట్లు పోలీసులు చెప్పారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY KANDI RAMACHANDRA REDDY, printed at SRI MATHA PRINTERS, H.NO.1-1-562/1, GANDHI NAGAR, HYDERABAD. Telangana- 500020, PUBLISHED AT 43/A, MLA Colony, Road No. 12, Banjara Hills, Hyderabad. Telangana- 500034. RNI NO : APTEL/2003/09316. PH NO : 7436939999, Email : mahaapatrika@gmail.com